జాతీయ దినపత్రిక
Postal Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక :261 | పేజీలు 8 | వెల : 5 | బుధవారం 11 జూన్ 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక
ప్రకటనదారులకు విజ్ఞప్తి...

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...
9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.
వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.
పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....
మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజీ |
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఫ్రంట్ పేజీ : 30,000/- |

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



## ఆడబిడ్డలపై చేయి వేయాలంటేనే భయపడాలి

**అమరావతి:** ఆడబిడ్డలపై చేయి వేయాలంటే భయపడే పరిస్థితిని రాష్ట్రంలో తీసుకురావాలని పోలీస్ ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని రామగిరి మండలంలో ఎనిమిదో తరగతి బాలికపై సామూహిక లైంగిక దాడి ఘటనపై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. ఈ ఘటనలో నిందితులను వెంటనే అరెస్ట్ చేసి.. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంగళవారం అమరావతిలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో చోటు- చేసుకున్న ఘటనలపై ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా ఒక యువతి హత్య, మరో బాలికపై సామూహిక అత్యాచారం కేసును వేగంగా విచారణ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పక్కా ఆధారాల సేకరణతో నిర్దిష్ట సమయంలో నిందితులకు శిక్ష పడేలా చూడాలని అధికారులకు ఆయన సూచించారు. పోలీసులకు పూర్తి స్వేచ్ఛను ఇస్తున్నానన్నారు. గంజాయి బ్యాచ్ ఆట కట్టించాలని స్పష్టం చేశారు. ఇక ఈ రెండు ఘటనల్లో దర్యాప్తు, చర్యల వివరాలను సీఎం చంద్రబాబుకు ఈ సందర్భంగా డీజీపీ, ఉన్నతాధికారులు వివరించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని రామగిరి మండలంలో ఎనిమిదో తరగతి చదువుతోన్న దళిత బాలికపై గత రెండేళ్లుగా అత్యాచారం జరుగుతోంది. ఈ ఘటనలో యువకుల నుంచి 60 ఏళ్ల వృద్ధుల వరకు ప్రమేయం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటన చాలా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీంతో

**అనంత జిల్లాలో ఘటనలపై సీఎం చంద్రబాబు సీరియస్**

**పోలీస్ అధికారులతో సమీక్ష..కఠిన చర్యలకు ఆదేశం**

ఆరుగురు నిందితులను మంగళవారం అచ్చంపల్లి వద్ద పోలీసులు అరెస్ట్ చేశారు. మరో ఏడుగురు నిందితులు పరారీలో ఉన్నారు. వారిని సైతం అరెస్ట్ చేస్తామని శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీ రత్న వెల్లడించారు. బాధితురాలని వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తరలించామన్నారు. అలాగే బాధితురాలికి పూర్తి భద్రత కల్పించామని స్పష్టం చేశారు.

## అధికారిక కార్యక్రమంగా కూటమి ఏడాది పాలన

**సుపరిపాలన-స్వర్ణాంధ్రప్రదేశ్ పేరుతో వేడుకలు**

**12న వేడుకలకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ**

2లో..






2లో..

## 11 ఏళ్లలో అవినీతి రహిత సమర్థ పాలన

**అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం**

**ప్రపంచ దేశాలు భారత్‌వైపు చూసేలా చేసిన మోడీ**

**11 ఏళ్ల అభివృద్ధి కార్యక్రమాలపై పుస్తకం విడుదల**

**కార్యక్రమంలో మాట్లాడిని కేంద్రమంత్రికిషన్ రెడ్డి**

## బస్ పాస్ ధరల పెంపుపై నిరసన



**బస్ భవన్ ముట్టడికి కవిత యత్నం**

2లో..

**రోడ్డుపై బైఠాయించడంతో అరెస్ట్**

**బస్ భవన్ ఎదుట బిఆర్ఎస్‌వి మెరుపు ధర్నా**

## మహిళలపై సజ్జల వ్యాఖ్యలు దారుణం

**మూర్ఖుడిలా ప్రవర్తిస్తున్న సజ్జల తదితరులు**

**ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల**

అన్నమయ్య: అమరావతి మహిళలపై వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఆమె మీడియాతో మాట్లాడారు. మహిళలను కించపరుస్తూ సజ్జల ఒక మూర్ఖుడిలా మాట్లాడారని మండిపడ్డారు. వైకాపా చేసిన తప్పునే మళ్లీ మళ్లీ చేస్తోందన్నారు. సజ్జల కుమారుడు భార్గవ్‌రెడ్డి సోషల్‌మీడియాను అడ్డుపెట్టుకొని నాపై కూడా దుష్ప్రచారం చేశారు. వైఎస్ కుమార్తె, ఒక మహిళ అని కూడా చూడకుండా కించపరిచారు. జగన్ అందరినీ నా అక్కాచెల్లెళ్లు అంటారు.. కానీ, ఆయన సొంత చెల్లికే మర్యాద లేదు. ఇక రాష్ట్రంలోని మహిళలను ఏం గౌరవిస్తారని విమర్శించారు. ఏపీ మహిళలను ఉద్దేశించి వైసీపీ నేత సజ్జల రామకృష్ణ రెడ్డి చేసిన వ్యాఖ్యలు పెను దుమారాన్ని రేపుతున్నాయి. సజ్జల వ్యాఖ్యలను ప్రతీ ఒక్కరూ ఖండిస్తున్నారు. తాజాగా వైసీపీ నేత చేసిన కామెంట్స్‌పై వైఎస్ షర్మిలా రెడ్డి స్పందిస్తూ.. మహిళల మీద సజ్జల రామకృష్ణ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నా మన్నారు.



సజ్జల కొడుకు సోషల్ మీడియాను అడ్డుపెట్టుకొని తనను కూడా వదిలి పెట్టలేదన్నారు. సైతాన్ సైన్యంతో తన మీద తప్పుడు ప్రచారం చేయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ బిడ్డ అని, ఒక మహిళా అని చూడకుండా కించపరిచారని అన్నారు. జగన్ నా అక్క చెల్లెళ్ళు అంటారని.. కానీ జగన్ సొంత చెల్లికే మర్యాద లేదని..
ఇక రాష్ట్రంలో వీళ్ళు మహిళలకు ఏం గౌరవం ఇస్తారు అంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ మహాసముద్రమన్నారు. సముద్రంలో మంచితో పాటు చెత్త కూడా ఉంటుందని తెలిపారు. అప్పుడప్పుడు చెత్త పైకి వస్తుందన్నారు. పార్టీ మూర్ఖుడిలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మహిళలను పిశాచులతో పోల్చుతారా.. మహిళలను రాక్షసులు అంటారా అంటూ ఫైర్ అయ్యారు. సంకర జాతి అని మహిళలను అవమానిస్తారా అని అన్నారు. చేసిన తప్పుకి క్షమాపణ చెప్పడానికి ఎందుకు నామోషీ అని ప్రశ్నించారు. వైసీపీ చేసిన తప్పును మళ్ళీ మళ్ళీ చేస్తోందన్నారు. ఇదే అభివృద్ధి చెందుతుంటే లాగే వాళ్ళు కూడా ఉన్నారన్నారు.
పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. పార్టీకి క్రమశిక్షణ కమిటీ ఉందని.. అటు-వంటి వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. పార్టీపై దుష్ప్రచారం చేస్తే ఊరుకునేది లేదని వైఎస్ షర్మిలా రెడ్డి హెచ్చరించారు.



## కొమ్మినేనికి 14 రోజుల రిమాండ్

**అమరావతి మహిళలపై అసభ్య వ్యాఖ్యల కేసులో అరెస్టయిన సాక్షి ఛానల్ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావును పోలీసులు మంగళగిరి కోర్టులో హాజరుపరిచారు.**

మంగళగిరి: అమరావతి మహిళలపై అసభ్య వ్యాఖ్యల కేసులో అరెస్టయిన సాక్షి ఛానల్ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావును పోలీసులు గుంటూరు జిల్లా మంగళగిరి కోర్టులో హాజరుపరిచారు. కోర్టు ఆయనకు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. అనంతరం గుంటూరు జిల్లా జైలుకు ఆయనను తరలించారు. సోమవారం హైదరాబాద్‌లో కొమ్మినేనిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.



## నేడు కాళేశ్వరం కమిషన్ ముందుకు కెసిఆర్

**గజ్వేల్:** కాళేశ్వరం కమిషన్ విచారణకు బుధవారం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ హాజరు కానున్నారు. ఈ సందర్భంగా భారీగా జనసమీకరణతో రావాలని పార్టీలో చర్చించారు. కెసిఆర్ వెంట భారీ కాన్వాయ్‌తో వచ్చి హల్‌చల్ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇదిలావుంటే మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి కెసిఆర్‌తో భేటీఅయ్యారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్, హరీశ్ రావు మధ్య కాళేశ్వరం కమిషన్ విచారణ అంశంపై సుదీర్ఘ చర్చ జరిగింది. కాళేశ్వరం కమిషన్ ఎదుట కేసీఆర్ హాజరుకానున్న నేపథ్యంలో ఇద్దరు నేతలు విచారణ అంశంపై చర్చించారు. బలప్రదర్శన ఏర్పాట్లపై కూడా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. కాళేశ్వరం కమిషన్‌కి ఇచ్చేందుకు ఇప్పటికే కేసీఆర్ నివేదిక సిద్ధం చేశారు. అయితే హరీష్ రావును కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నల ఆధారంగా మరో నివేదిక కూడా సిద్ధం చేస్తున్నారని తెలుస్తోంది. హరీష్ రావుతో పాటు- ఫామ్‌హౌస్‌లో మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కూడా ఉన్నారు. సోమవారం కాళేశ్వరం కమిషన్ విచారణకు సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు హాజరయ్యారు. విచారణ అనంతరం నేరుగా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లిన హరీశ్ రావు.. కేసీఆర్‌తో భేటీ అయ్యారు. కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలు, విచారణ తీరుపై కేసీఆర్‌కు వివరించారు. వీరి భేటీ సుమారు 5 గంటల పాటు సాగింది. మంగళవారం మరోసారి హరీశ్ రావు ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లి కేసీఆర్‌తో భేటీ- అయ్యారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు బుధవారం కేసీఆర్ హాజరుకావాల్సి ఉండడంతో వీరి భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. విచారణ సందర్భంగా కమిషన్‌కు అందించాల్సిన డాక్యుమెంట్స్ ఇప్పటికే సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కూడా ఇచ్చే యోచనలో కేసీఆర్ ఉన్నట్లు- సమాచారం. కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరయ్యేందుకు కేసీఆర్ వెళ్లే సమయంలో ఆయనకు మద్దతుగా భారీ సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇప్పటికే ప్రణాళికలు రూపొందించినట్లు- సమాచారం. హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డితో పాటు- చుట్టుపక్కల జిల్లాల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివస్తారని తెలుస్తోంది. మేడిగడ్డ బ్యారేజీ పియర్స్ కుంగడం.. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో బుంగలు బయటపడిన నేపథ్యంలో గతేడాది రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో విచారణ కమిషన్‌ను నియమించింది. ఇప్పటికే ఈటెల, హరీష్‌లతో విచారణ ముగిసింది.

**మరోమారు కెసిఆర్‌తో హరీష్ సుదీర్ఘ మంతనాలు**

**చర్చనీయంశాలపై ఇరువురు నేతల మల్లగుల్లాలు**

**భారీ కాన్వాయ్‌తో కెసిఆర్ హాజరయ్యేలా ప్లాన్**

# ఢిల్లీలోనే మకాం వేసిన సిఎం రేవంత్



నివేదించారు. అలాగే మంత్రుల పనితీరుపై ఇప్పటికే పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ అధిష్టానానికి నివేదిక ఇచ్చారు. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, వివిధ స్థాయి నేతలతో భేటీలో అందిన సమాచారం ఆధారంగా ఆమె నివేదికలు రూపొందించారు. కీలక శాఖల బాధ్యతలు అన్ని కొందరు మంత్రులే నిర్వహిస్తుండటంతో పని భారం కారణంగా కొన్ని శాఖల్లో ఆశించిన ఫలితాలు రావట్లేదనే అంచనలో కాంగ్రెస్ ముఖ్య నేతలు ఉన్నారు. మంత్రుల పనితీరు వ్యవహార శైలిపై కేసి వేణుగోపాల్ గతంలోనే ఢిల్లీలో సమావేశం నిర్వహించి సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రభుత్వ పాలనా వ్యవహారాలు, మంత్రుల వ్యవహార శైలి, పనితీరుపై తన అంచనాలను అధిష్టాన ముఖ్యులతో సీఎం రేవంత్ రెడ్డి పంచుకున్నారు. విద్య, మున్సిపల్ పట్టణాభివృద్ధి, హోం, న్యాయం సహా పదికి పైగా కీలక శాఖలు ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. ప్రస్తుతం ముఖ్యమంత్రి వద్ద ఉన్న మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖను విడగొట్టి మున్సిపల్ శాఖను మరొకరికి ఇచ్చే అవకాశం ఉంది. కాగా తనకు విద్యుత్తు లేదా విద్యాశాఖ ఇవ్వాలని వివేక్ కోరుతున్నారు. ప్రస్తుతం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వద్ద విద్యుత్ శాఖ ఉంది. త్వరలో కొన్ని కార్పొరేషన్ చైర్మన్ పోస్టులను భర్తీ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాగా తెలంగాణలో కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులకు శాఖల కేటాయింపుపై హస్తినలో కసరత్తు మొదలైంది. ఇందులో భాగంగా సోమవారం సాయంత్రం ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయి దాదాపు గంటసేపు చర్చించారు. మంత్రులకు శాఖల కేటాయింపుపైనే ప్రధానంగా వీరి చర్చ సాగినట్టు– తెలిసింది. ప్రస్తుతం మంత్రివర్గంలో ఎవరెవరి దగ్గర ఏయే శాఖలున్నాయి? రెండు, మూడు మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న వారెవరు? కొత్తగా మంత్రివర్గంలో చేరిన వాకిటి శ్రీహరి, గడ్డం వివేక్, అడ్లూరి లక్ష్మణ్‌కు ఏ శాఖలు కేటాయించాలి? అనే అంశాలపై సుదీర్ఘంగా చర్చించినట్టు సమాచారం. దీనికి సంబంధించిన జాబితాను కేసీ వేణుగోపాల్‌కు సీఎం రేవంత్ అందించినట్టు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలను కొత్తవారికి కేటాయించే అంశంపై సమాలోచన జరిగినట్టు– తెలుస్తోంది. అయితే, ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలన్నీ ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. అందులో ప్రధానమైనవి.. విద్య, పురపాలకం, హోం, గనులు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ– సంక్షేమం, వాణిజ్య పన్నులు, పశుసంవర్ధక శాఖ, న్యాయ, కార్మిక, క్రీడలు యువజన శాఖ. వీటిలో విద్యా శాఖను తనకు కేటాయించాలని గడ్డం వివేక్ కోరుతున్నట్టు– తెలిసింది. ఇదే విషయాన్ని మల్లికార్జున ఖర్గేకు సైతం తెలియజేసినట్టు– సమాచారం. అయితే, వివేక్‌కు కార్మిక, మైనింగ్, క్రీడల శాఖ.. అడ్లూరి లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక, యువజన, న్యాయ లేదా మత్స్య శాఖ కేటాయించే అవకాశం ఉన్నట్టు– జోరుగా ప్రచారం జరుగుతోంది. దీంతోపాటు– .. మంత్రివర్గంలో స్థానం దక్కుతుందని ఆశించి నిరాశ చెందిన వారి ప్రభావమెంత వారిని శాంతింపజేయడం ఎలా అనే అంశాలపై కూడా కేసీ, రేవంత్ రెడ్డి మధ్య చర్చ జరిగినట్టు సమాచారం. మంత్రివర్గంలో మరో ముగ్గురికి అవకాశం ఉన్న నేపథ్యంలో మిగిలిన వారికి ఈసారి చోటు– కల్పిస్తామనే నమ్మకం కలిగించాలని రేవంత్ రెడ్డికి కేసీ సూచించినట్టు తెలిసింది. అలాగే.. ప్రస్తుతం కీలక మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న వారి వ్యవహారశైలి, పనితీరు తదితర అంశాలను ఆయన అడిగి తెలుసుకున్నట్టు– సమాచారం. ఈ నేపథ్యంలో ఒకరిద్దరి మంత్రుల శాఖల్లో మార్పులు చేసే అవకాశం ఉన్నట్టు– కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ క్రమంలోనే ఉత్తమ్‌కు పిలుపు రావడంతో అనుమానలు బలపడుతున్నాయి. ఉత్తమ్ నీటిపారుదలతో పాటు పౌరసరఫరాల శాఖ నిర్వహిస్తున్నారు. దీంతో ఆయన శాఖల్లో మార్పులు జరగవచ్చని అంటున్నారు.



# ఆషాఢ బోనాలకు 20 కోట్లు విడుదల

హైదరాబాద్: నగరంలో ప్రసిద్ధి చెందిన ఆషాఢ పండుగ బోనాల ఉత్సవాలు త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో బోనాల ఉత్సవాలపై మంగళవారం అన్ని విభాగాల అధికారులతో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్లఉ సమీక్షించారు. బోనాల పండుగ కోసం ప్రభుత్వం రూ. 20 కోట్లు కేటాయించిందని మంత్రి తెలిపారు. ఎటువంటి ఇబ్బంది లేకుండా గత ఏడాది బోనాల పండుగ జరుపుకున్నామని, ఒకటి రెండు చోట్ల ఇబ్బందులు తలెత్తాయని.. ఈ సారి ఎలాంటి సమస్యలు లేకుండా నిర్వహించాలని ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి తెలిపారు. వీఐపీ మూమెంట్‌లో తొక్కిసలాటలు జరుగుతున్నాయని, అవి జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు– చెప్పారు.

జోగినీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని.. గతంలో జరిగిన దానికంటే ఇంకా మంచిగా బోనాల ఉత్సవాలు జరపాలని అనుకుంటున్నామని మంత్రి కొండా సురేఖ చెప్పారు. సరస్వతి పుష్కరాలు కూడా అద్భుతంగా నిర్వహించామని.. పక్క రాష్ట్రాల భక్తులు కూడా ఎంతో అభినందించారని అన్నారు. అధికారులు సమన్వయంతో ఉండి డ్యూటీ చేయాలని.. సంయమనం పాటించాలని కోరుతున్నామన్నారు. భక్తులతో దురుసుగా ప్రవర్తించకుండా మర్యాద పూర్వకంగా వ్యవహరిస్తూ దర్శనం చేయించాలన్నారు. గత ఏడాది బోనాల సమయంలో పొన్నం ప్రభాకర్ వీడియో వైరల్ అయిందని.. ఈసారి ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఎవరి డ్యూటీ వారు సక్రమంగా చేయాలని మంత్రి కొండా సురేఖ అధికారులకు సూచించారు.

గోల్కొండ జగదాంబిక అమ్మవారి తొలి బోనంతో బోనాల ఉత్సవాలు ప్రారంభం అవుతాయన్నారు. గోల్కొండ జాతర, బల్కంపేట ఎల్లమ్మ తల్లి వార్షిక కల్యాణోత్సవం, లష్కర్, లాల్ దర్వాజ బోనాలు, అమ్మవారి అంబారి ఊరేగింపు, రంగం కార్యక్రమాలు అన్ని సక్రమంగా జరిగేలా యాక్షన్ ప్లాన్ రెడీ చేస్తున్నామని మంత్రి చెప్పారు. ఈసారి బోనాలకు ప్రభుత్వం రూ. 20 కోట్లు– విడుదల చేసిందన్నారు. నూతన దేవాలయాలు యాడ్ అయ్యాయి కాబట్టి ఇంకో 10 శాతం ఫండ్స్ రిలీజ్ చేయాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎండోన్మెంట్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ చెక్కులు డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం త్వరగా పూర్తి చేయాలన్నారు. డ్యూటీ లా కాకుండా ప్రతి ఒక్కరు అమ్మవారి ఆజ్ఞతో సేవ చేస్తున్నామని అనుకోవాలన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా

కార్యక్రమం జరగాలని కోరుకుంటు–న్నట్లు– మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. ఈ ఏడాది తొలి బోనం జూన్ 26న చారిత్రాత్మక గోల్కొండ కోటలో ప్రారంభం కానుందని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. తర్వాత వరుసగా బల్కంపేట ఎల్లమ్మ, ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ బోనాలు జరగనున్నాయి. బోనాల పండుగను రాష్ట్ర గౌరవానికి మారు పేరుగా మార్చేందుకు ప్రభుత్వం ఇప్పటికే రూ. 20 కోట్లు– కేటాయించింది. పండుగకు ముందు దేవాలయాల అభివృద్ధికి ఇవ్వబోయే చెక్కులను రెవెన్యూ మరియు ఎండోమెంట్స్ శాఖలు సమన్వయం చేసుకొని పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.ప్రత్యేకంగా హైదరాబాద్ నగరానికి గుర్తింపు తీసుకొచ్చే బోనాల ఉత్సవాలపై ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. బోనాల పండుగను ఏ అడ్డంకులు లేకుండా నిర్వహించేం దుకు జీహెచ్ఎంసీ, శానిటేషన్, రెవెన్యూ, లైటింగ్, వాటర్ ఫెసిలిటీ–, కంట్రోల్ రూమ్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు. పోలీసు శాఖ లా అండ్ ఆర్డర్ పరంగా అప్రమత్తంగా ఉండాలి. అన్ని శాఖలతో సమన్వయం పెంచి పండుగ వేళ ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరారు. అధికారులు తమ బాధ్యతను కేవలం ఉద్యోగంగా కాకుండా, భక్తి భావంతో సేవగా భావించి ప్రతి చర్యను శ్రద్ధగా చేయాలని మంత్రి సూచించారు. ప్రత్యేకించి ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ, బల్కంపేట ఎల్లమ్మ ఉత్సవాలపై 'ప్లాన్ ఆఫ్ యాక్షన్' సిద్ధం చేయాలని అన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో బోనాల పండుగ విజయవంతంగా జరిగితే, ఇది హైదరాబాద్ నగరానికి అంతర్జాతీయ స్థాయిలో గౌరవాన్ని తీసుకొస్తుంది అని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. అందరూ బాధ్యతగా తమ పనిని నిర్వహించి, నృత్యాలు, ఊరేగింపులు, సంప్రదాయ వేడుకలతో బోనాలను ఘనంగా జరపాలని పిలుపునిచ్చారు.

# బస్ పాస్ ధరల పెంపుపై నిరసన

హైదరాబాద్:: తెలంగాణ జాగృతి నేత, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టయ్యారు. పెంచిన బస్ పాస్ ధరలను వెంటనే తగ్గించాలంటూ తెలంగాణ జాగృతి కార్యకర్తలతో కలిసి మంగళవారం బస్ భవన్‌ను ముట్టడించేందుకు కవిత ప్రయత్నించారు. ఆ క్రమంలో ఆమె ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆమె రోడ్డుపై బైఠాయించడంతో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. ఈ మేరకు కవిత, పోలీసుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. కవిత ధర్నాతో స్థానికంగా ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. దీంతో కల్వకుంట్ల కవితను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం ఆమెను చంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తెలంగాణ ప్రజలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అడ్డగోలుగా దోచుకుంటోందని.. విద్యార్థులు, ప్రజలపై తీవ్ర భారం పడుతోందని ఈ సందర్భంగా కవిత ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రాయణ గుట్ట పోలీస్ స్టేషన్‌కు కవితను తరలించడంతో జాగృతి కార్యకర్తలు సైతం భారీగా పోలీస్ స్టేషన్‌కు చేరుకుని పోలీసులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అన్ని రకాల బస్ పాస్ ఛార్జీలను టీజీఎస్ఆర్టీసీ పెంచింది. ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్‌తోపాటు– మెట్రో డీలక్స్ ఛార్జీలనూ పెంచేసింది. మరోవైపు పెంచిన బస్ పాస్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులు బస్ భవన్ ఎదుట మెరుపు ధర్నా చేపట్టారు. ధర్నాకు దిగిన అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షుడు పడాల సతీష్, కడారి స్వామి యాదవ్‌తో పాటు– బీఆర్ఎస్వీ శ్రేణులను, విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా గెల్లు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్సు పాస్ ఛార్జీలు పెంచడం వల్ల పేద విద్యార్థులపై ఆర్థిక భారం పడుతుంది. ఒక్కో విద్యార్థిపై రూ. 250 నుంచి రూ. 350 వరకు భారం పడుతోంది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విద్యార్థులపై ఈ విధమైన భారం ఏదీ విధించలేదు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి, ఒకవైపు బస్సులను పెంచక విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ.. మరోవైపు చార్జీలు పెంచి విద్యార్థులపై రేవంత్ సర్కార్ ఆర్థిక భారాన్ని మోపుతుందని గెల్లు శ్రీనివాస్ యాదవ్ మండిపడ్డారు. పెంచిన బస్సు చార్జీలను వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు. దాదాపు 20 శాతం మేర ఛార్జీలను పెంచడంతో హైదరాబాద్ నగర వాసులపై అధిక భారం పడనుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. అయితే ఈ బస్ పాస్ ఛార్జీల పెంపుపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఇప్పటికే స్పందించారు. బస్ పాస్ ఛార్జీలు పెంచి చాలా కాలమైందని.. ఈ నేపథ్యంలో వాటిని పెంచాల్సి వచ్చిందంటూ వివరణ ఇచ్చారు. బస్ ఛార్జీల పెంపు నేపథ్యంలో ప్రజలపై ఆర్థిక భారం పడుతుందంటూ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని బస్ భవన్‌ను ముట్టడించేందుకు యత్నించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టయ్యారు.

# 11 ఏళ్లలో అవినీతి రహిత సమర్ధ పాలన



విజయవాడ: మోదీ నాయకత్వంలో.. ఈ 11సంవత్సరాలలో దేశంలోని అన్ని రంగాలు అభివృద్ధి పథంలో ముందుకి దూసుకెళు తున్నాయని భారత ప్రధాని నరేంద్ర మోదీపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రశంసల జల్లులు కురిపించారు. దేశ ప్రజల కోసం ఆయన అనేక సంక్షేమ కార్యక్రమాలు అందించారని అన్నారు. విజయవాడ పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దేశంలో బీజేపీ ప్రభుత్వం సాధించిన విజయాలను మాట్లాడుతూ.. గత 11 సంవత్సరాల్లో భారతదేశం అనేక రంగాల్లో అసాధారణ పురోగతి సాధించిందని స్పష్టం చేశారు.' ఒక్క రూపాయి అవినీతి జరిగిందని ఏ రాజకీయ పార్టీ కూడా ఆరోపణలు చేయలేదని, నీతి నిజాయితీతో ఒక సమర్థవంతమైన నాయకత్వంతో మోదీ పాలన కొనసాగుతోందన్నారు.. ప్రపంచ దేశాలు సైతం భారత దేశం వైపు చూసేలా మోదీ పాలన సాగుతోంది. అన్ని సామాజిక వర్గాల వారికి పెద్దపీట వేసి పాలన చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపట్టిన అనేక పథకాలు క్షేత్ర స్థాయిలో అమలు జరిగేలా ప్రణాళికలు ఉంటున్నాయి. కరోనా సమయంలో పేద ప్రజలు ఎవరు ఆకలితో ఉండకూడదనే ఉద్దేశంతో రేషన్ అందించారు. 4 కోట్ల ప్రజలకి ఇళ్లు కట్టించారు. మౌలికంగా అనేక మార్పులు తీసుకొచ్చారని అన్నారు. అలాగే మోదీ ప్రభుత్వం 11 ఏళ్ల అభివృద్ధి కార్యక్రమాలపై పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి ఇంకా బీజేపీ నేతలు దేశ అభివృద్ధికి మోదీ పాలన ఎంత కీలకమైందో వివరించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. గత 11 ఏళ్లలో మోదీ ప్రభుత్వం మీద ఒక్క అవినీతి ఆరోపణ కూడా రాలేదని, ఇది దేశ ప్రజల నమ్మకానికి నిదర్శనమన్నారు. పేద, అణగారిన వర్గాలకు పెద్దపీట వేసేలా మోదీ పాలన ఉందని అన్నారు. రైతులు, యువత, మహిళలు ఈ నాలుగు ప్రధాన విభాగాల అభివృద్ధి కోసమే ప్రతి కార్యక్రమం రూపకల్పన చేశారని అన్నారు. భారతదేశం నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని, ఇటీవలే 4 ట్రిలియన్ డాలర్స్ ఎకానమీగా మారిందని కిషన్ రెడ్డి తెలిపారు. పన్నుల వ్యవస్థలో సమగ్ర మార్పులు చేసి, జీఎస్టీ ద్వారా 'వన్ నేషన్ వన్ ట్యాక్స్' లక్ష్యాన్ని సాధించామని తెలిపారు. 2014లో 6.91 కోట్ల పన్నులు కట్టే వారు ఉండగా, ఇప్పుడు 15.66 కోట్లకు పెరిగిందని వివరించారు. అలాగే మోదీ ప్రభుత్వం రైతుల కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకుందని తెలుపుతూ.. వ్యవసాయ బడ్జెట్ 25,633 కోట్ల నుంచి 1.33 లక్షల కోట్లకు పెరిగిందని, 82 శాతం వరకు గిట్టుబాటు ధరలు పెరిగినట్లు వెల్లడించారు. 11 కోట్ల మంది రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా ఏటా నేరుగా రైతు అకౌంట్ లోకి నగదు అందిస్తామని అన్నారు. అలాగే ఉగ్రవాదం విషయంలో జీరో టాలరెన్స్ పాలసీ అనుసరిస్తున్నామని చెప్పారు. పఠాన్ కోట్ సర్జికల్ స్ట్రయిక్ పహల్గావ్ దాడి, ఆపరేషన్ సింధూర్ వంటి చర్యలు భారత్ శక్తిని చాటిచెప్పినట్టు– పేర్కొన్నారు. బ్రహ్మోస్, బ్రహ్మాస్త్రం వంటి సామర్థ్యాలు దేశ రక్షణను మరింత బలంగా తీర్చిదిద్దాయని అన్నారు. మరోవైపు దేశంలో అమృత్ భారత్ పథకం కింద 1300 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తుండగా.. 1.46 లక్షల కి.మీ. జాతీయ రహదారులు, 7.7 లక్షల కిమీ గ్రామీణ రహదారులు నిర్మించామని చెప్పారు. రైల్వే బడ్జెట్ 29,056 కోట్ల నుంచి 2.42 లక్షల కోట్లకు పెరిగిందని, 136 వందే భారత్ రైళ్లు ప్రారంభించామని వివరించారు. ఇక ఉడాన్ స్కీం ద్వారా సామాన్యులకూ విమానయానాన్ని అందుబాటులోకి తెచ్చామని, 2014లో 71 విమానాశ్రయాలు ఉండగా.. ఇప్పుడు 159కి పెరిగినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా 26 ఆఒఒఃూ ఆసుపత్రులు ఇప్పటికే పనిచేస్తుండగా, మరో 15 నిర్మాణంలో ఉన్నాయని వివరించారు. బేటీ– బచావో – బేటీ– పఢావో, దీన్ దయాళ్ ఉపాధ్యాయ విద్యుత్ యోజన, ఆర్టికల్ 370 రద్దు, 140 శాటిలైట్‌ల ప్రయోగం, చంద్రుడి దక్షిణ ధృవాన్ని చేరటం వంటి చర్యలు మోదీ ప్రభుత్వం సామాజికంగా, శాస్త్రీయంగా దేశాన్ని ముందుకు నడిపించిందని అన్నారు. ఇక తెలంగాణ రాష్ట్రం గురించి మాట్లాడుతూ.. 2014లో లాభాల్లో ఉన్న రాష్ట్రం, మోదీ విధానాలను పాటించకపోవడంతో ఇప్పటికి 10 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయిందని కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్డీఏ కూటమికి ప్రజలు మంచి విజయాన్ని అందించారని బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారతదేశానికి సుపరిపాలన, ధృడమైన నాయకత్వంతో మంచి పాలన అందిస్తున్నారని ఉద్ఘాటించారు. వికసిత్ భారత్ కేవలం అభివృద్ధి చెందిన భారత దేశమే కాదు ప్రతి సామాజికవర్గం ఎదుగుదల సాధించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కోరుకుంటున్నారని వ్యాఖ్యానించారు. మోదీ నాయకత్వంలో దేశాన్ని పాలించగల సత్తా ఉందని ప్రజలు భావించి బీజేపీకి భారీ విజయాన్ని అందించారని చెప్పారు. సబ్ కా వికాస్, సబ్ కా ప్రయాస్, సబ్ కా విశ్వాస్‌తో అన్ని లక్ష్యాలని ఛేదించాలనే ఉద్దేశంతో మోదీ పాలన కొనసాగిస్తున్నారని వివరించారు. దేశంలో అవినీతి రహిత పాలన ఉండాలని ప్రజలు భావించి బీజేపీని గెలిపిస్తున్నారని చెప్పుకొచ్చారు పురందేశ్వరి. ఆంధ్రరాష్ట్రంలో గత జగన్ ప్రభుత్వం రాక్షస పాలనతో ప్రజలని ఇబ్బందులకి గురి చేశారని పురందేశ్వరి మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఏపీలో అధికారంలోకి వచ్చాక అభివృద్ధి దిశలో పాలన కొనసాగుతోందని అన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలు అందించటం అలాగే రాజధాని నిర్మాణం కోసం నిధులు కేటాయించారని పురందేశ్వరి పేర్కొన్నారు.

# అక్షర సంకల్పానికి తూట్లు !

ప్రతి ఆవాసంలోనూ స్కూలు పెట్టి పిల్లలకు విద్యను చేరువ చేయాలన్న సంకల్పంతో ఏర్పాటు చేసిన ఏకోపాధ్యా పాఠశాలలు కనుమరుగు అయ్యాయి. ప్రభుత్వ పాఠశాలలను ఓ క్రమపద్ధతిలో ప్రైవేట్ పాఠశాలలు మింగేశాయి. దీంతో మారుమూల గ్రామాల ప్రజలకు ప్రైవేట్ స్కూళ్లు దిక్కయ్యాయి. వారు మెల్లగా గ్రామాలకు బస్సులను పెట్టి, మండల కేంద్రాల్లో స్కూళ్లు పెట్టి, అందమైన బొమ్మలు చూపి ముగ్గులోకి దించుతూ వచ్చారు. ఇలాగత దశాబ్దకాలంగా ప్రైవేట్ స్కూళ్ల విజృంభణతో ప్రభుత్వ పాఠశాల లు కనుమరుగు అయ్యాయి. ఉమ్మడి ఏపిలో ఇలా అనేక స్కూళ్లు మూతపడ్డాయి. రాష్ట్ర విభజన తరవాత కూడా పాలకులు ఇదే ధోరణి అవలంబించడంతో అనేక పాఠశాలలు మూతపడ్డాయి. డిఎస్సీల గొడవ, జీతాల గొడవ లాంటివి లేకుండా చేసే కుట్రలో భాగంగా అనేక స్కూళ్లను మూసేశారు. ఘనత వహించిన తెలంగాణలో కెసిఆర్ సర్కార్ ఈ విషయంలో వడివడిగా అడుగులు వేసింది. అందుకే విద్యారంగంలో తీసుకున్న చర్యలు క్షేత్రస్థాయిలో ఎలాంటి ప్రభావం చూపలేదు. పేదలకు విద్యు అందించాలన్న ఆలోచన లేకుండా ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకున్నాయి. ఇంగ్లీష్ మీడియం ఆశ చూపి స్కూళ్ల విలీనంతో చిన్నపిల్లలు తమ సమీప స్కూళ్లకు వెళ్లే అవకాశం కోల్పోయేలా చేసిన ఘనతను నాటి సిఎం జగన్ సాధించారు. ఒకప్పుడు విద్యను గ్రామస్థాయికి తీసుకుని వెళ్లాలన్న సంకల్పంతో ఏకోపాధ్యాయ పాఠశాలలను ప్రారంభించారు. చిన్న గ్రామానికి కూడా స్కూలు ఉండాలన్న సంకల్పం వచ్చింది. అక్కడ ఒక్కరే టీచర్‌ను నియమించి నడిపించారు. దీంతో అనేక గ్రామాల్లో ఏకోపాధ్యాయ స్కూళ్లు ఏర్పడ్డాయి. తల్లిదండ్రులు తమపిల్లలను ఉన్న ఊర్లోని స్కూలుకు పంపడం వల్ల అక్షరజ్ఞానం వచ్చింది. ఇది అక్షరాస్యతకు తోడ్పడింది. అక్షరాస్యతను పెంచే క్రమంలో ఇదో విప్లవాత్మక చర్యగా చూడాలి. ఈ లక్ష్యం దెబ్బతినకుండా ప్రభుత్వాలు మరింత పకడ్బందీగా విద్యావ్యవస్థను అమలు చేయాల్సింది పోయి వాటిని మూతేశారు. ప్రభుత్వాలు జీతాల భారం తగ్గించుకునే క్రమంలో స్కూళ్ల విలీనం చర్యలకు పూనుకున్నాయి. దీనివల్ల సామాన్యులకు ప్రభుత్వ విద్య దూరం అయ్యింది. ఇది కూడా కార్పోరేట్ కుట్రలో భాగమే అని చెప్పాలి. వారు వెనకవుండి ఆడించిన కారణంగానే ప్రభుత్వాలు ఈ చర్యలకు దిగాయి. ఈ సమస్యను అర్థం చేసుకోకుండా ప్రాథమిక పాఠశాలలను.. ప్రాథమి కోన్నత, ఉన్నత విద్యాపాఠశాలల్లో విలీనం చేసారు. గతంలో పాలించిన జగన్ నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర నిరసన వ్యక్తం అయ్యింది. మా పాఠశాలను వేరే పాఠశాలలో విలీనం చేయవద్దంటూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చేశారు. నిజానికి ప్రతి గ్రామానికి పాఠశాల ఉండాలన్న సంకల్పం దెబ్బతినకుండా చూడాల్సిన ప్రభుత్వం విలీనం పేరుతో ఇలా చేయడంతో సామాన్యులకు విద్యను దూరం చేశారు. అలాగే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇదే తంతు కొనసాగింది. ఇలా వందలాది పాఠశాలలను మూసివేశారు. ఇదంతా కుట్రపూరితంగా జరిగిన కార్యక్రమంగా గుర్తించాలి. దీంతో ప్రైవేట్ విద్యా సంస్థలు తమ విస్తరణకు అవకాశంగా తీసుకున్నాయి. గ్రామాలకు బస్సులను నడుపుతూ, మండల కేంద్రాల్లో స్కూళ్లను పెడుతూ, వాటిని పెంచుకుంటూ వచ్చారు. దీంతో విధిలేక తల్లిదండ్రులు ఇంటిముందుకు వచ్చే బస్సులో తమ పిల్లలను ప్రైవేట్ స్కూళ్లకు పంపుతున్నారు. దీంతో వారిపై ఆర్థికభారం పడుతోంది. అనివార్యంగా ఇప్పుడు గ్రామాల్లో ప్రజలు తమ పిల్లను ప్రైవేట్ స్కూల్లకు బలిచేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం పెట్టాలన్న సంకల్పం మంచిదే అయినా గ్రామాలకు పాఠశాలలను దూరం చేయడం మాత్రం సరికాదు. ప్రాథమిక పాఠశాలలను విలీనం చేయడం ద్వారా తమ పిల్లలు

బడులకు దూరమవుతారంటూ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్న తీరు ప్రభుత్వం వెంటనే గుర్తించి దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి. సంస్కరణల పేరుతో పాఠశాలలను మూసివేస్తామంటే ఎలాగని గతంలోనే ఎపి హైకోర్టు నిలదీసింది. జాతీయ విద్యావిధానమంటూ విద్యాహక్కు చట్టానికి విరుద్ధంగా పాఠశాలల విలీనం, ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ ఎలా చేపడతారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. విద్యాహక్కు చట్టం మేరకు విద్యార్థులు, ఉపాధ్యాయుల నిష్పత్తిని పాటిస్తున్నట్లు కనిపించడం లేదని కూడా హైకోర్టు అభిప్రాయ పడింది. ప్రాథమిక విద్య మాతృభాషలోనే ఉండాలని విద్యా హక్కు చట్టం చెబుతోంది. సర్కారు చర్యలు విద్యా వ్యవస్థను బలపరిచేలా ఉండాలే కానీ నిర్వీర్యం చేసేలా ఉండకూడదని పాలకులగుర్తించడం లేదు.

## అధికారిక కార్యక్రమంగా కూటమి ఏడాది పాలన

అమరావతి: కూటమి ప్రభుత్వం ఏడాది పాలన సందర్భంగా సుపరిపాలన– స్వర్ణాంధ్రప్రదేశ్ పేరుతో రాష్ట్ర స్థాయి వేడుకలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 12న గురువారం సాయంత్రం ఈ వేడుకలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, అఖిలభారత సర్వీసు అధికారులతో కార్యక్రమం నిర్వహించనున్నారు. కార్యక్రమానికి తగిన ఏర్పాట్లు– చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయి.. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. దీనిపై కీలక ఉత్తర్వులు జారీ చేసింది ఏపీ సర్కార్.. రాష్ట్ర స్థాయి వేడుకగా కూటమి ఏడాది పాలన నిర్వహించాలని నిర్ణయించారు.. జూన్ 12వ తేదీన సాయంత్రం ఈ వేడుకలు నిర్వహించనున్నారు.. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఆల్ ఇండియా ఆఫీసర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని నిర్వహించాలని స్పష్టం చేసింది.. దీనికి సంబంధించిన తగిన ఏర్పాట్లు– చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది కూటమి సర్కార్.. 'సుపరిపాలన.. స్వర్ణాంధ్రప్రదేశ్' పేరుతో రాష్ట్ర స్థాయి కార్యక్రమం నిర్వహించనున్నారు.. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ– సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు.. ఐఏఎస్ అధికారులు, ఐపీఎస్ అధికారులు పాల్గొంటారని ఉత్తర్వుల్లో పేర్కొంది. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసి జూన్ 12 నాటికి ఏడాది పూర్తి కానుంది. దీనిని ప్రభుత్వం ఒక వేడుకలా ఈ కార్యక్రమం నిర్వహించనుంది.. ఈ కార్యక్రమంలో సీఎం, డిప్యూటీ– సీఎం, మంత్రులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు పాల్గొంటారు.. ఎంపీలు.. కేంద్ర మంత్రులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.. ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి.. సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి ప్రత్యేకంగా ఈ సమావేశంలో వివరించనున్నారు.

## కారుణ్య నియామకాల్లో భాగంగా ప్రభుత్వ ఉద్యోగ పత్రం అందజేత!



**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం కారుణ్య నియామకాల్లో భాగంగా 1 సంవత్సరం క్రితం అనారోగ్యంతో చనిపోయిన హెడ్ కానిస్టేబుల్ యాదగిరి, కుమారుడైన కె. వినోద్ కు జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగ నియామక పత్రాన్ని అందజేసిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ.
ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం కారుణ్య నియామకాల్లో భాగంగా 1 సంవత్సరం క్రితం అనారోగ్యంతో చనిపోయిన హెడ్ కానిస్టేబుల్ యాదగిరి, కుమారుడు కె. వినోద్ కు జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగ నియామక పత్రాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు. విధి నిర్వహణలో మరణించిన పోలీసు కుటుంబాలకు విడతలవారీగా కారుణ్య నియామకాలలో ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. నీతి నిజాయితీగా ఉద్యోగాలు చేస్తూ డిపార్ట్మెంట్ కు మంచి పేరు తీసుకుని రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏఓ యాదమ్మ, సూపరింటెంట్ ఫయాజుద్దీన్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ మల్లేశం గౌడ్, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల ప్రక్రియ వేగవంతం చేయాలి:

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**
**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

జిల్లాలోని వివిధ ప్రభుత్వ భవనాల నిర్మాణం మరమ్మతులు మౌలిక సదుపాయాల కల్పన వంటి పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.

సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియం ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులు, ఎంపీడీవోలతో ప్రభుత్వ భవనాల నిర్మాణం, మరమ్మతులు, మౌలిక సదుపాయాల కల్పన పై సమీక్షించారు.

వివిధ కార్యక్రమాలు,పథకాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు ప్రహరీ గోడలు, టాయిలెట్స్, కిచెన్ షెడ్, వివిధ ప్రభుత్వ భవనాల మరమ్మతులు, కొత్త భవనాల నిర్మాణాలకు పనులు మంజూరు చేశామని తెలిపారు. ఈ పనులకు సంబంధించిన గ్రౌండింగ్ 100 శాతం పూర్తి చేయాలన్నారు. ఏఈలు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనులు మొదలయ్యేలా చూడాలన్నారు. ఇది వరకే మొదలైన పనులను వేగవంతం చేసి రెండు నెలల్లో నిర్మాణం పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.





ఇంకా అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్వాడి కేంద్రాలను స్థానిక ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ భవనాలు, కమ్యూనిటీ హాల్లోకి తరలించాలని ఆదేశించారు. అక్కడ అవసరమైన మరమ్మతులు చేయిస్తామని, టాయిలెట్స్ నిర్మిస్తామని, నీటి వసతి కల్పిస్తామని అన్నారు. ఎంపీడీవోలు, సిడిపివోలు సమన్వయంతో తరలింపు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. పాఠశాలలు ప్రారంభమవుతున్నందున మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు అన్ని ప్రభుత్వ పాఠశాలలను, వసతి గృహాలను శుభ్రం చేయించాలని ఆదేశించారు. వర్షం కారణంగా నీరు నిలవకుండా చూడాలని, తాగునీరు, విద్యుత్ సౌకర్యాలను తనిఖీ చేయాలని సూచించారు.

ప్రజావాణికి 304 దరఖాస్తులు:

ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. 304 మంది అర్జీలు సమర్పించగా కొన్ని దరఖాస్తులు అక్కడికక్కడే పరిష్కరించారు. ఆన్లైన్లో పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా అధికారులు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, జిల్లా రెవెన్యూ అధికారులు వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, డి.ఎం.డబ్ల్యూ.ఓ పవన్ కుమార్ పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలని ఇంజనీరింగ్ కార్మికులు ధర్నా

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, జూన్ 10**



: ఇంజనీరింగ్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ పిడుగురాళ్ల పట్నంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కమిషనర్ పర్వతనేని శ్రీధర్ కి అందజేశారు. సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి తెలగపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన అమలు చేయాలని కూటమి ప్రభుత్వం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులతో చర్చలు జరిపి వారి డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, ఏండ్ల తరబడి పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని, పండుగ సెలవులు, క్యాజువల్ లీవులు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, తదితరు డిమాండ్లు వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా దశల వారిగా ఉద్యమం చేపడతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు కాంద్రగుంట రాజు,కోపూరు విజయ్, రమేష్, గద్దె శ్రీను, వెంకయ్య, వేముల శ్రీనివాసరావు మధు, రవికుమార్ ,కొండలు, గుంటి నాగేశ్వరరావు ,కంప సాగర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల నుండి చెత్తను స్వీకరిస్తున్న పారిశుద్ధ కార్మికులు

**తుగ్గలి:ఉదయం న్యూస్:**

మండల కేంద్రమైన తుగ్గలి నందు సర్పంచ్ రవి, సర్పంచ్ గౌరవ సలహాదారులు తుగ్గలి నాగేంద్ర మరియు పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ ఆదేశాల మేరకు పారిశుద్ధ కార్మికులు గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా ప్రజల నుండి చెత్తను స్వీకరిస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ గౌరవ సలహాదారుడు తుగ్గలి నాగేంద్ర మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పారిశుద్ధ పనులను నిర్వహించి, గ్రామాలలో ఎటువంటి



అంటువ్యాధులు ప్రబలకుండా ట్రాక్టర్ ద్వారా చెత్తను పారిశుద్ధ కార్మికుల ద్వారా తొలగిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ప్రభుత్వం అందజేసిన తడి చెత్త,పొడి చెత్త టబ్బులను వినియోగించి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన తెలియజేశారు. పారిశుద్ధ కార్మికులకు గత ఆరు నెలల నుండి పెండింగ్ లో ఉన్న జీతాలను తమకు మంజూరు చేయాలని పారిశుద్ధ కార్మికులు కోరుచున్నారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులు అంజనయ్య,బెన్ని తదితరులు పాల్గొన్నారు.

## దినదినాభివృద్ధి దిశలో వనపర్తి నియోజకవర్గం.

**ఉదయం న్యూస్ వనపర్తి**





విద్యాపర్తికి పూర్వ వైభవంబిమరో విద్యాలయ నిర్మాణానికి ప్రభుత్వం పరిపాల అనుమతులు జారీ. అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికిలి రూ .3కోట్ల 50లక్షలు మంజూరువనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి నిరంతర కృషి పట్టుదల వలన కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో విద్యాపర్తిగా పేరెన్నికగన్న వనపర్తి నియోజకవర్గం పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుంది. ఇప్పటికే 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ నిర్మాణానికి నేడు టెండర్ ప్రక్రియ కొనసాగుతోంది. నేడు వనపర్తి జిల్లా కేంద్రంలో నూతనంగా "అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల" నిర్మాణానికి ప్రభుత్వం రూ. 3.50 కోట్లు మంజూరు చేస్తూ పరిపాలన అనుమతులు జారీ చేసింది. వనపర్తి నడిబొడ్డున ఉన్న బాలుర ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలకు అధునాతన హంగులతో నూతన భవన నిర్మాణాలు చేపట్టింది వసతిగృహాలలో (%ఫ్రశీర్‌వశ్రీ%) ఉండి విద్యనభ్యసించే విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలను పెంచి వారి ఇబ్బందులను తొలగించి విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎంతో తోడ్పాటును అందిస్తోందినూతన మండలాలలో నూతనంగా %ఖ+దీఎ% పాఠశాలలను ఏర్పాటు చేసి బాలిక విద్యాభివృద్ధికి బాసటగా నిలిచిందిపాఠశాల ప్రారంభానికి ముందే అన్ని పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫామ్ లు పంపిణీ చేసి సర్వం సిద్ధంగా ఉంచింది. పదేళ్ల పాలనలో నిర్వీర్యమైన విద్యావ్యవస్థ నేడు మళ్లీ పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుంది అనడంలో అతిశయోక్తి లేదు

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం తయారు చేయాలి:

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




ప్రభుత్వ వసతి గృహాల్లోని విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని తయారు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వంట చేసే సిబ్బందికి సూచించారు.

జిల్లాలోని అన్ని కేజీబీవీలు, బాలికల రెసిడెన్షియల్ హాస్టళ్లలో వంట చేసే 90 మంది సిబ్బందికి రామడుగు మండలం వెదిర గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరై సిబ్బంది వంట చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. శిక్షణలో భాగంగా వంట సిబ్బంది తయారుచేసిన భోజనాన్ని రుచి చూశారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వంట సిబ్బంది వ్యక్తిగతంగా పరిశుభ్రత పాటిస్తూ వంటగది పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వంట చేసేందుకు పరిశుభ్రమైన నీరు వాడాలని, నాణ్యతతో కూడిన భోజనం తయారు చేయాలని అన్నారు. డైట్ మెనూలో పేర్కొన్న విధంగా వివిధ రకాల పిండి వంటలు, పలహారం వంటివి రుచికరంగా చేయాలన్నారు. శిక్షణలో నేర్చుకున్న ప్రకారం వంట చేయాలని సూచించారు. కేజీబీవీలలో స్థలం ఉన్నందున వంటకు ఉపయోగకరమైన కరివేపా వంటి మొక్కలు నాటాలని, స్వీట్ పొటాటో వంటి పాదులు వేయాలని, కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజేశ్వరి, జిల్లా బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, కేజీబీవీ ప్రిన్సిపాల్ కవిత పాల్గొన్నారు.

## మధిర ఆర్టీసీ డిపో అభివృద్ధి పనులకు రూ 8.5 కోట్లు మంజూరు

**ఉదయం న్యూస్ వనపర్తి**



11న బుధవారం అభివృద్ధి పనులకు భూమి పూజ చేయనున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కహాజరుకానున్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్త్వరలో మధిర డిపోకు రానున్న ఎలక్ట్రికల్ బస్సులు సుదూర ప్రాంతాలకు సర్వీసులు నడిపేందుకు కేంద్రంగా మారనున్న మధిర ఆర్టీసీ డిపో

## బదిలీపై వెళ్తున్న ఉద్యోగి కి సన్మానం



**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

బ్రహ్మంగారిమఠం మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తూ .... సిద్ధవటం మండలం భాకరాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీపై వెళ్లిన సుజనేంద్ర కు మంగళవారం మండల పరిషత్ సభా భవనంలో ఎంపీడీవో వెంగమునిరెడ్డి తో సహా మండల పరిషత్ ఉద్యోగులు , వివిధ శాఖల అధికారులు శాలువ, పూలమాలతో ఘనంగా సన్మానించారు.

## స్మశాన స్థలం ఆక్రమణల నుండి కాపాడాలి



**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

స్మశాన స్థలమును ఆక్రమణల నుంచి కాపాడాలని అలాగే రెవిన్యూ అధికారులు స్మశాన స్థలాన్ని ఆక్రమణలను తొలగించి, హద్దులు నిర్మించాలని కందిమల్లాయపల్లె పుర ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం బద్వేల్ రోడ్డులోని ఆంజనేయస్వామి దేవాలయం సమీపంలో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సునీల్ స్థానిక టిడిపి వైసిపి నేతలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## డా: వాకిటి శ్రీహరి ముదిరాజ్ కు మంత్రి పదవి బి.సి.ఎఫ్ హర్షం

**ఉదయం న్యూస్ వనపర్తి.**

: డాక్టర్ వాకిటి శ్రీహరి ముదిరాజ్ తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినందున వెనుకబడిన కులాల సమాఖ్య బీసీ ఫెడరేషన్ ( %దీజఖీ% ) ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో బాణాసంచా పేల్చి ఘనంగా ఆనందోత్సవాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో బి సి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నాగనమోని చెన్నరాములు ముదిరాజ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానానికి కట్టుబడి డాక్టర్ వాకిడి శ్రీహరి ముదిరాజ్ కు తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ లో మంత్రి పదవి ఇవ్వడం హర్షించదగ్గ విషయమని అదేవిధంగా రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ జనాభా దామాషా ప్రకారం బీసీలకు సీట్లను కేటాయించాలని అదే పద్ధతిలో మిగతా రాజకీయ పార్టీలన్నీ కూడా బీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి జనాభా దామాషా ప్రకారం సీట్లను కేటాయించి బీసీల పట్ల నిజాయితీలు నిరూపించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గౌ సోనియా గాంధీ రాహుల్ గాంధీలకు మరియు గౌ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదములు తెలిపారు . మిగతా పార్టీలు కూడా అదే విధంగా తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆయన సూచించారు . వెంటనే బీసీల కులగణన చేసి జనాభా దామాషా ప్రకారం పార్లమెంట్లో బిల్లు పెట్టి ఆర్డినెన్స్ ద్వారా బీసీలకు చట్టబద్ధమైన రిజర్వేషన్లు అమలు చేసేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని అన్ని ప్రతిపక్ష పార్టీలను కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు కే వెంకటేశ్వర్లు అమడబాకుల రామన్ గౌడ్ మాజీ ఎంపీటీసీ, ఏర్పుల తిరుపతి యాదవ్ , పి తిరుపతయ్య యాదవ్ జిల్లా ప్రధాన కార్యదర్శి , జిల్లా ఉపాధ్యక్షులు సురేందర్ బాబు , జిల్లా కార్యదర్శి బొల్లెద్దుల కృష్ణయ్య ,%బాజఖీ% రాష్ట్ర కార్యదర్శి బహుజన రమేష్ ,%దీజఖీ% పెబ్బేరు మండల ప్రధాన కార్యదర్శి బోయ శివకుమార్ నాయుడు, %దీజఖీ% కార్మిక విభాగం వనపర్తి పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి మన్నెం , పెద్దిరాజు , ధన్వాడ వెంకటేష్ ముదిరాజ్ , రొయ్యల శివన్న , జానంపేట బాలయ్య , బోలె మోని అంజి తదితరులు పాల్గొన్నారు

# పదవీ బాధ్యతలు స్వీకరించారు



**ఉదయం న్యూస్) అమరావతి**

అనంతపురంకు చెందిన టీడీపీ నాయకుడు వెంకట శివుడు యాదవ్ ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ మండలి వైస్ చైర్మన్గా నియమితులై సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర కార్మిక సంక్షేమ మండలి కార్యాలయంలో జరిగింది. పదవి స్వీకరణ అనంతరం ఆయన కార్మిక శాఖ సెక్రటరీ మరియు కమిషనర్ ఎం.వి. శేషగిరి బాబును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వెంకట శివుడు మాట్లాడుతూ... కార్మికుల అభ్యున్నతికి కృషి చేస్తానని, 1987లో రూపొందిన కార్మిక సంక్షేమ నిధి చట్టం ప్రకారం పరిధిలోకి వచ్చే కార్మికుల సంక్షేమం కోసం తనవంతు సేవలందిస్తానని తెలిపారు. తనకు ఈ పదవి లభించడం వెనుక తెలుగుదేశం పార్టీ నేతలు చంద్రబాబు నాయుడు, నారా లోకేశ్ ప్రోత్సాహమే కారణమని పేర్కొన్నారు. తెలుగుదేశం మరోసారి బీసీల పార్టీ అని ఈ నియామకం స్పష్టంగా చాటిందని వ్యాఖ్యానించారు. పార్టీ ఇచ్చిన ఈ బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తానని, జీవితాంతం పార్టీకి అండగా ఉంటానని ఆయన తెలిపారు. తనకు రాష్ట్ర స్థాయి పదవి ఇవ్వడంపై పార్టీ పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంక్షేమ కమిషనర్ ఎ. గణేషన్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ షేక్ అహమ్మద్ అలీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్: సి. శేఖర్ యం

# నేరాల నియంత్రణకు పోలీస్ సబ్ కంట్రోల్ లు దోహద పడతాయి

అదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఉదయం న్యూస్




శివాజీ చౌక్ వద్ద పోలీస్ సబ్ కంట్రోల్ ప్రారంభం
ఎస్బిఐ బ్యాంకు పరిసర ప్రాంతాలలో నేరాల నియంత్రణ, ట్రాఫిక్ కంట్రోల్ కు సబ్ కంట్రోల్ ద్వారా పర్యవేక్షణ.
త్వరితగతిన స్పందించడానికి అందుబాటులోకి పోలీస్ సిబ్బంది
ప్రజలకు తక్షణ సహాయార్థం షిఫ్ట్ ల వారిగా అందు బాటులో ఉండనున్న పోలీసు సిబ్బంది.
పోలీస్ సబ్ కంట్రోల్ రూమ్ కు సహకరించిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు..
ఆదిలాబాద్ పట్టణంలోని మార్కెట్ ఏరియా ముఖ్యమైన ప్రదేశం శివాజీ చౌక్ నందు నిత్యం రద్దీగా ఉంటూ ప్రజలతో నిండి ఉంటుందని, ఆ ప్రదేశంలో ఎలాంటి పోలీసు సహాయ సహకారాలు అవసరమున్న తక్షణ సహాయార్థం ఎస్బిఐ బ్యాంకు వద్ద పోలీస్ సబ్ కంట్రోల్ అందుబాటులో ఉంటుందని దానిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఎస్బిఐ బ్యాంకు వారి సహకారం తో ప్రారంభించారు. మొదటగా బ్యాంకు ఉన్నతాధికారుల జిల్లా ఎస్పీకి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికి, సిబ్బంది సమక్షంలో సబ్ కంట్రోల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ. శివాజీ చౌక్ ప్రాంతం అనునిత్యం గ్రామీణ ప్రాంత ప్రజలతో రద్దీగా ఉంటుందని ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా మరియు ఎలాంటి నేరాలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసు సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండడానికి, అవాంఛనీయ సంఘటనలో జరిగిన వెంటనే అత్యవసర సమయంలో స్పందించే విధంగా పోలీసు సిబ్బంది ఉండే విధంగా సబ్ కంట్రోల్ రూమ్ ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్ లో సిబ్బంది ఉదయం నుండి రాత్రి వరకు అందుబాటులో ఉంటూ ఎలాంటి అవసరమున్న ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు. బ్యాంకు నందు నిత్యం ప్రజలు నగదు లావాదేవీలు జరిగే పరిస్థితి ఉన్నందున ఎలాంటి నేరాలు జరగకుండా అడ్డుకోవడానికి ఈ కంట్రోల్ రూమ్ సిబ్బంది కృషి చేస్తారని తెలిపారు. తదుపరి బ్యాంకు ను పరిశీలించి బ్యాంకులో ఉన్నటువంటి లాకర్లకు భద్రత విషయంలో తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. అలారం సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తమై ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి , పట్టణ సిఐలు బి సునీల్ కుమార్, సిహెచ్ కరుణాకర్ రావు,మున్సిపల్ డీఈఈ కార్తీక్, ఎస్బిఐ రీజినల్ మేనేజర్ జి రామచంద్రరావు, సత్యనారాయణ, సురేష్, శ్రీధర్, ఉత్పల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌తో హరీష్ రావు భేటీ.!!

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఉదయం న్యూస్



కాళేశ్వరం కమిషన్ ఎదుట బీఆర్ఎస్ కీలక నేత సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు విచారణ ముగిసింది.
దాదాపు 40 నిమిషాల పాటు హరీష్ రావును కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించారు. ప్రాజెక్టు రీడిజైనింగ్ కారణాలను తెలుసుకున్నారు. రీడిజైనింగ్‌తో పాటు పలు కీలక అంశాలపై ప్రశ్నల వర్షం కురిపించారు. విచారణ అనంతరం హరీష్ రావు హుటాహుటిన ఎర్రబెల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌజ్‌లు వెళ్లారు.
కేసీఆర్‌తో భేటీ అయ్యి విచారణకు సంబంధించిన అంశాలను వివరించారు. కాళేశ్వరం కమిషన్ ఎంక్వైరీ అనంతరం వీరు భేటీ కావడం హాట్ టాపిక్‌గా మారింది. హరీష్ రావుతో పాటు మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి కూడా ఉన్నారు. కాగా, విచారణ అనంతరం హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ. కమిషన్ అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చానని అన్నారు. ఆధారాలు కూడా సమర్పించినట్లు తెలిపారు.

# మాజీ ముఖ్యమంత్రి జగన్ పై పోలీసులకు ఫిర్యాదు చేసిన బద్వేలు తెలుగుదేశం పార్టీ మహిళలు

బద్వేలు ఉదయం ప్రతినిధి



రాష్ట్ర రాజధానిపై దుష్ప్రచార దాడి చేయించినందుకు, మహిళల శీల హననం చేయించినందుకు, అమరావతిలో అధికంగా ఉన్న బీసీ ఎస్సీ మహిళలను అవమానించి నందుకు, ప్రముఖ బౌద్ధ క్షేత్రం పై దాడి చేయించినందుకు, కుంభకోణాల నుంచి ప్రజాదృష్టిని మళ్లించేందుకు దిగజారుడు రాజకీయాలు చేస్తున్న జగన్ పై చర్యలు తీసుకోవాలని బద్వేల్ నియోజకవర్గ తెలుగు మహిళలు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

# యోగాతో ఆరోగ్య ఆంధ్రాను సాధిద్దాం.!



రాయచోటి, జూన్ 09:(ఉదయం ప్రతినిధి)

శారీరక, మానసిక ఆరోగ్యం మరియు భావోద్వేగాల సమతుల్యతలు యోగాతోనే సాధ్యమని, అన్నమాచార్యుల వారి 617 వ జయంతిని పురస్కరించుకొని 617 మందితో తాళ్లపాక లో యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించామని, జిల్లా వ్యాప్తంగా 32000 మందితో యోగాసనాలు వేయించి అన్నమాచార్యుల వారికి ఘన నివాళి ఇచ్చామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. యోగాంధ్ర 2025 జిల్లాస్థాయి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం అన్నమయ్య జిల్లా, రాజంపేట మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన తాళ్లపాక లోని 108 అడుగుల అన్నమాచార్యుల విగ్రహం వద్ద జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆధ్వర్యంలో.. 617 మందితో అత్యంత ఆహ్లాదకర వాతావరణంలో యోగ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా మన రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా నేడు అన్నమయ్య జిల్లా, రాజంపేట మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన తాళ్లపాక లోని 108 అడుగుల అన్నమాచార్యుల విగ్రహం వద్ద 617 మందితో కలిసి యోగా ఆసనాలు వేయడం జరిగిందన్నారు. తొలి తెలుగు వాగ్గేయకారుడు, తిరుమలేశుని పై 32వేల సంకీర్తనలు రచించిన సంకీర్తనాచార్యుడు అన్నమయ్య నడయాడిన నేలలో... ఆయన పేరుతో అన్నమయ్య జిల్లా ఏర్పడిందని, ఈ ఏడాది మే 9న 617 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీ అన్నమాచార్యుల జయంతిని ఆయనను స్మరిస్తూ.. తాళ్లపాకలోని 108 అడుగుల అన్నమయ్య విగ్రహం వద్ద ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు 617 మందితో యోగాసనాలు వేసినట్లుగా పేర్కొన్నారు. అలాగే తిరుమలేశుని పై 32వేల సంకీర్తనలు రచించి జగద్విఖ్యాతి పొందిన సంకీర్తనాచార్యుడు.. శ్రీ అన్నమయ్య కు ఘన నివాళిగా జిల్లా వ్యాప్తంగా గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలో 32 వేల మందితో యోగా కార్యక్రమం నిర్వహించామన్నారు. యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకుంటే శారీరకంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా ఎంతో పరిణితి చెందేలా ఉన్నతమైన జీవితం వైపు అడుగులు వేసే విధంగా మనకు ఎంతో ఉపకరిస్తుందని, నేడు ఇక్కడ వేసిన ఆసనాలను మరొక నెల రోజులపాటు అభ్యాసం చేస్తూ దానిని నిత్యజీవితంలో భాగం చేసుకోవాలన్నారు. తద్వారా సంపూర్ణ ఆరోగ్యం చేకూరి ఆరోగ్య ఆంధ్ర సాధ్యమవుతుందన్నారు. నేటి కార్యక్రమం విజయవంతంలో భాగస్వాములైన వారందరికీ కూడా కలెక్టర్ అభినందనలు తెలిపారు.ఇందులో భాగంగా మొదట ఉదయం ఆరున్నర గంటలకు ప్రారంభమైన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా అన్నమాచార్య కీర్తనలను పాడి అలరించారు. రాజంపేట హైదర్ నగర్ కు చెందిన మహిజ వేసిన యోగాసనాలు అందరిని అబ్బురపరిచాయి. అనంతరం యోగా గురువు రంగనాథరెడ్డి యోగ కార్యక్రమంలో పాల్గొన్న వారందరితో వివిధ రకాల యోగ ఆసనాలు వేయించి ధ్యానం మరియు ప్రతిజ్ఞలతో యోగా కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు టిడిపి నాయకులు జగన్ మోహన్ రాజు, బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి, రాజంపేట సబ్ కలెక్టర్ నైడియా దేవి, రాజంపేట అడిషనల్ ఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే, జిల్లా పర్యాటక అధికారి నాగభూషణం, డి ఆర్ డి ఏ పి డి సత్యనారాయణ, డ్వామా పీడీ వెంకటరత్నం, పిఆర్, ఆర్అండ్బి, విద్యుత్ శాఖ ఎస్ఈలు దయాకర్ రెడ్డి, సహదేవరెడ్డి, డిఎంహెచ్ఓ ఉషశ్రీ, పశుసంవర్ధక శాఖ అధికారి, రాజంపేట మండలం ప్రత్యేక అధికారి గురు ప్రకాష్, రాజంపేట తహసిల్దార్, ఎంపీడీవో, మండల అధికారులు, పట్టణ ప్రముఖులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు!షైనింగ్ స్టార్స్ అవార్డులు దోహదం చేస్తాయని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. ఈ అవార్డును స్ఫూర్తిగా తీసుకొని గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అందుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. సోమవారం రాయచోటి పట్టణంలోని సుధా ఈవెంట్స్ ఫంక్షన్ హాల్ నందు జిల్లా యంత్రాంగం మరియు విద్యా శాఖ ఆధ్వర్యంలోజిల్లాలో పదవ తరగతి మరియు 12వ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు “షైనింగ్ స్టార్స్ – 2025” అవార్డుల ప్రధానం చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మీరందరూ మీ భావాలను పంచుకుంటున్నప్పుడు నాకు చాలా సంతోషంగా అనిపించింది. అన్నమయ్య జిల్లాలో పదవ తరగతి, 12వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి షైనింగ్ స్టార్స్ గా అత్యుత్తమ ప్రతిభ కలిగిన పిల్లలుగా ప్రభుత్వంచే గుర్తింపు పొంది జీవితంలో మరొక స్థాయికి మీరు ఎదిగారని చెప్పారు. ఉన్నతికి దోహద పడిన ప్రతిభా అవార్డుకార్యక్రమంలో అవార్డు పొందిన విద్యార్థులు, తల్లిదండ్రులు ఇక్కడ మాట్లాడుతూ ఉంటేవారి మాటల్లోని సంతోషం... నా 12వ తరగతి అయిపోయినప్పటి గత జ్ఞాపకాలు, నేను అనుభవించిన సంతోషం గుర్తొచ్చాయి. 2002లో ఇంటర్మీడియట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఉమ్మడి రాష్ట్రం హైదరాబాదులో అప్పటి మరియు ప్రస్తుత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఆరోజు ప్రతిభ అవార్డు అందుకున్న విద్యార్థులలో నేను ఒకడిని. అవార్డు అందుకున్న రోజు నేను కూడా ఐఏఎస్ ఆఫీసర్ అవుతానని అనుకోలేదు. ప్రతిభ ఉన్నప్పుడు మనం ఉన్నత లక్ష్యాలను పెట్టుకోవాలి. అప్పుడే ఖచ్చితంగా చేరుకుంటాము. మా అమ్మ నాన్న చదువుకోలేదు. కానీ నన్ను చదివించారు. ప్రతిభా అవార్డు తీసుకున్నాను, దాంతోపాటు స్కాలర్షిప్ కింద 12,500 రూపాయలు పొందాను. ఆనాడు ఎంసెట్ ద్వారా ఉస్మానియా ఇంజనీరింగ్ కళాశాలలో సీటు వస్తే.. అక్కడ కట్టాల్సిన ఫీజు 5వేల రూపాయలు. హాస్టల్ ఫీజు మరొక రూ.7200లు. ఆ సంవత్సరం మొత్తం ఫీజులు నా స్కాలర్షిప్ తో సరిపోయి నేను చదువుకోవడానికి ఎంతో ఉపయోగపడింది. చదువు పూర్తయి, ఐఏఎస్ ఆఫీసర్ అయ్యి, ఆనాడు ఏ వ్యక్తి చేతుల మీదుగా ప్రతిభా పురస్కారాలు అందుకున్నానో.. అదే వ్యక్తి ప్రభుత్వంలో నేడు ఈ జిల్లా కలెక్టర్ గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ ఉండటం అనే భావన చాలా సంతోషం కలిగిస్తోందని పేర్కొన్నారు. అదేవిధంగా ఈ రోజు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు విద్యాశాఖ మంత్రి లోకేష్ గారు ఆలోచించి.. పిల్లలో ప్రతిభను వెలికి తీయాలి, వాళ్లని ప్రోత్సహించాలి, వెన్ను తట్టి వాళ్లలో ఉన్న సామర్థ్యాన్ని వెలికి తీసి సమాజం ముందు గుర్తిస్తే వాళ్లకు కూడా వారిపై ఎంతో నమ్మకం కలుగుతుందనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని చెప్పారు. సమాజంలో నేడు ఎంతో పోటీ ఉంది. పిల్లలు అందరిలో కూడా ఒక్కొక్కరిలో ఒక్కొక్క రకంగా విభిన్నమైన ప్రతిభ కలిగి ఉంటారన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు, తల్లిదండ్రులకు అర్థమయ్యేలా రామాయణంలో హనుమంతుని కథను, అలాగే మొసలి, జింక, కోతి ఒకే రకమైన పోటీలో వాటి సహజ గుణాన్ని బట్టి ఒక్కొక్క చోట విజయం సాధించడం గురించి ఒక చిన్న కథను చెప్పారు. పిల్లలలో ఉన్న ప్రతిభను గుర్తించి పిల్లలు ఏది ఇష్టపడుతున్నారు, ఎక్కడ కష్టపడడానికి ఇష్టంగా ఉన్నారు, ఏ కష్టాన్ని ఇష్టంతో చేస్తారు, ఏ కష్టం చేస్తుంటే వారిలో ప్రేరణ కలుగుతూ ఉంటుంది, మరింత చేయాలనిపిస్తుంది,

మరింత ఎదుగుదల కావాలనిపిస్తుందో తల్లిదండ్రులు గుర్తించి ప్రోత్సహిస్తే పిల్లలు అత్యున్నత శిఖరాలకు చేరుకుంటారని, ప్రతిభ అవార్డుల ప్రాముఖ్యత తెలుస్తుందని చెప్పారు. విద్యార్థులు కూడా ఏ రంగంలో తమకు ఆసక్తి ఉందో ఆ రంగంలో లక్ష్యాలను నిర్దేశించుకుని ఉన్నత శిఖరాలను అందుకోవడానికి కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న అత్యుత్తమ ప్రతిభను గుర్తించి వారిని వెన్ను తట్టి ప్రోత్సహించేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి, అలాగే విద్యాశాఖ మంత్రిలు షైనింగ్ స్టార్స్ కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఒక మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన విద్యాశాఖ వారికి, అవార్డు పొందిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం
అన్నమయ్య జిల్లాలో
అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 185 మంది 10వ తరగతి విద్యార్థులకు మరియు అత్యుత్తమ మార్కులతో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన 36 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 20వేలు నగదు, మెడల్, ధ్రువీకరణ పత్రం లను జిల్లా కలెక్టర్ మరియు ముఖ్య అతిధుల చేతుల మీదుగా అందజేశారు.అంతకుముందుగా షైనింగ్ స్టార్ అవార్డు పొందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కార్యక్రమంలో తమ మనోభావాలను పంచుకొని ప్రతిభ గలిగిన విద్యార్థులను వెన్ను తట్టి ప్రోత్సహించడంతోపాటు, విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి పై తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ విద్య జిల్లా అధికారి రవి, డీఈఓ సుబ్రహ్మణ్యం, కళాశాల, పాఠశాల ప్రధానోపాధ్యా యులు, కళాశాలల లెక్చరర్లు, ఉపాధ్యాయులు, ఎంఈఓలు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అవగాహన శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని

## కలెక్టర్ ఎం. మనుచౌదరి అన్నారు

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్



ధర్తీ అభ జన్భాగిదరి అభియాన్ పథకం ద్వారా జిల్లాలోని అన్ని గిరిజన గ్రామాలలో ఈ నెల 15 నుండి 30 తారీఖు వరకు అవగాహన శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ సదస్సులలో ఆధార్ కార్డ్, ఆయుష్మాన్ భవ కార్డు, పీఎం కిసాన్ పథకం ప్రయోజనాలు, జన్ ధన్ అకౌంట్, స్కాలర్షిప్ కవరేజ్ ఇతర సంబంధిత సామాజిక భద్రత పథకాల మీద అవగాహన కల్పించడం జరుగుతుందని ఈ అవగాహన సదస్సులలో గిరిజన ప్రజలు పాల్గొని ఆయా పథకాల ప్రయోజనాలు తెల్సుకొని వాటి ద్వారా లబ్ధి పొందాలని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి ఒక ప్రకటనలో తెలిపారు.

# బద్వేలు ఖాజీ 2 గా మౌల్వి మహమ్మద్ రఫి

బద్వేలు ఉదయం ప్రతినిధి



బద్వేలు ఖాజీ 2గా మౌల్వి మహమ్మద్ రఫిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడంతో మంగళవారం ఆయన పలువురు ముస్లిం పెద్దల సమక్షంలో బాధ్యతలు చేపట్టారు.అనంతరం టిడిపి ఇంచార్జ్ రితేష్ రెడ్డిని కలసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా రితేష్ రెడ్డి మాట్లాడుతు బద్వేలు పట్టణంలో ముస్లిం జనాభా అధికంగా వున్న దృష్ట్యా వారి సౌకర్యార్థం అదనంగా మరొక ఖాజీ వుంటే బాగుంటుందని తెలపడంతో,ఈ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించడమైందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ముస్లిం సంక్షేమానికి కట్టుబడి వుందన్నారు.వారి అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణాధ్యక్షులు వెంగళరెడ్డి,షేక్ మహబూబ్ బాష, తెలుగుయువత కడప పార్లమెంట్ ఉపాధ్యక్షులు జహంగీర్ బాష, టిడిపి మైనారిటీ పట్టణాధ్యక్షులు ఎస్ ఎం బాష,జమాల్ వలి ( అమీర్ సాహెబ్ ), రసూల్,ఆవాజ్ నాయకులు ఎస్ ఏ సత్తార్, ఖాదర్ వలి, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం,

ఉదయం న్యూస్ వనపర్తి.



వనపర్తి జిల్లా కేంద్రం 28వ వార్డ్ వెంగళరావు కాలనీలో కోట్ల శిరీష రవి ఆధ్వర్యంలో నిర్వహించి. ఉచిత మెగా వైద్య శిబిరం, రక్తదాన శిబిరంలో అత్యధికంగా పాల్గొని దాదాపు 300 మంది వినియోగించుకోవడం జరిగింది అదేవిధంగా వైద్యులు ప్రతి ఒక్కరికి ఆరోగ్యం ఎంతో ముఖ్యమని దానిని మనం చాలా జాగ్రత్తగా కాపాడుకోవాలని అదేవిధంగా ప్రతి ఒక్కరు రక్తం దానం చేసి మరొక ప్రాణాన్ని నిలబెట్టాలని తెలియజేయడం జరిగింది ఈ వైద్య శిబిరంలో ఏపీ వైసీ నేషనల్ కోఆర్డినేటర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి సామాజిక నాయకుడు పోచ రవీందర్ రెడ్డి , మత్స్యశాఖ జిల్లా అధ్యక్షుడు నందిమల్ల యాదయ్య, కోళ్ల వెంకటేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, %వీణ% బాబా, ఉమ్మల్ల రాములు, నక్క రాములు యాదవ్, ప్రేమ్ నాథ్ రెడ్డి,వినోద్ గౌడ్, శివ గౌడ్, చరణ్ రాజ్, నాగార్జున, రవి సాగర్,నరేష్ సాగర్, దిలీప్ గౌడ్, వంశీ ముదిరాజ్, అబ్దుల్లా, విజయ్, రాములు, జీవన్, నిరంజన్, రోహన్, పాల్గొన్నారు

# గెలిచిన ఓడిన ప్రజా సంక్షేమమే ధ్యేయం



**ఉదయం న్యూస్ వనపర్తి:** గెలిచిన ఓడిన ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నిత్యం ప్రజాసేవలో కోట్ల శిరీష రవి. వనపర్తి జిల్లా కేంద్రం 28వ వార్డు వెంగళరావు కాలనీలో ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి సహకారంతో మూడు బోర్లను వేయించడం జరిగింది వాటికి మోటార్లని బిగించి?????? వినియోగంలోకి తేవడం జరిగింది ఈ సందర్భంగా కాలనీవాసులు మహిళలు చిన్న, పెద్దలు అందరూ గంగాదేవికి టెంకాయలు కొట్టి పూజ చేసి ఆనందం వ్యక్తం చేశారు అదేవిధంగా వెంగళరావు కాలనీ వాసుల తరపున మరియు కోట్ల శిరీష రవి తరపున ఎమ్మెల్యే తుడిమేగా రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు.

ఉదయం న్యూస్



# రాయలసీమను సస్యశ్యామలం చేస్తాం

**రాయచోటి, జూన్ 10:(ఉదయం ప్రతినిధి)**

రాయలసీమ ప్రాంతానికి నీళ్లు అందించి పరిశ్రమలు స్థాపించి సస్యశ్యామలం చేసి చూపిస్తామని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారుస్వర్ణాంధ్ర -2047 ద్వారా ఆదర్శ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.మంగళ వారం గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అమరావతి నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్వర్ణాంధ్ర -2047, నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ ఆవిష్కరించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి రాయచోటి కలెక్టరేట్ నుంచి రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్వర్ణాంధ్ర -2047, నియోజకవర్గ విజన్ ఆక్షన్ ప్లాన్ యూనిట్ కార్యక్రమం ద్వారా ఆంధ్రప్రదేశ్ ను ఆదర్శ రాష్ట్రంగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.

ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజన్-2047 కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని మంత్రులు ఎమ్మెల్యేలు జిల్లా కలెక్టర్లు శాసనమండలి సభ్యులతో విజన్ 2047 పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి నియోజకవర్గంలో రాబోయే 4, సంవత్సరాలలో ఎలాంటి అభివృద్ధి చేయాలి, అభివృద్ధి సంక్షేమమే కాకుండా రాష్ట్రంలో ఉన్న ప్రజలు సంతోషంగా ఉండాలనే ఉద్దేశంతో ఒక విజన్ డాక్యుమెంట్ చేయడం జరిగిందన్నారు. ఈ యాక్షన్ ప్లాన్ ద్వారా రాష్ట్రం 2047 కు అభివృద్ధి పథంలో వెళ్లే విధంగా ఇప్పటి నుంచే ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు.

రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఒక ఎమ్మెల్యే ఆఫీసు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇందుకు సంబంధించి ఎమ్మెల్యే ఆఫీస్ నిర్మాణానికి 10 లక్షలు కేటాయించడం జరిగిందన్నారు.నియోజకవర్గాల అభివృద్ధికి సంబంధించి ఎం ఎస్ ఎం ఈ ప్రాజెక్టులు మరియు అక్కడ ఏ వనరులు ఉన్నాయి, ఏ విధమైన అభివృద్ధి చేయాలి, అక్కడ విద్యావంతులకు ఉపాధి అవకాశాలు ఎలా కల్పించాలి తదితర విషయాల గురించి ముఖ్యమంత్రివర్యులు కులభూషంగా



వివరించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఈనెల 12వ తేదీకి ఏడాది పూర్తవుతున్న శుభ సందర్భంగా ఆరోజు విజయవాడలో మంత్రులు ఎమ్మెల్యేలు జిల్లా కలెక్టర్ల తో రాష్ట్ర అభివృద్ధి గురించి ముఖ్యమంత్రివర్యులు సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.వచ్చే నాలుగు సంవత్సరాలలో అమరావతి పోలవరం పూర్తి చేయడమే కాకుండా రాయలసీమకు ఇచ్చిన హామీలను కూడా అతి త్వరలో నెరవేర్చడం జరుగుతుందన్నారు.

గతంలో ఇచ్చిన హామీ ప్రకారం రాయలసీమలో స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరుగుతుందన్నారు.

ముఖ్యమంత్రివర్యులు రాయలసీమ ప్రాంతానికి గోదావరి జలాలు తీసుకొస్తామని చెప్పడం జరిగిందన్నారు. అందులో భాగంగా గోదావరి నీరు మలకచర్ల వరకు తీసుకొచ్చి హంద్రీనీవా గాలేరు నగరి ఏవైతే పూర్తయ్యాయో వాటికి నీరు అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా స్వర్ణాంధ్ర 2047, డాక్యుమెంట్ 100% అమలయ్యేందుకు అన్నమయ్య జిల్లాలోని అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మన జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు.రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కలెక్టర్ కార్యాలయంలో సీఎం వీడియో కాన్ఫరెన్స్ కు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ సమస్యలను అది రూపంలోమంత్రివర్యులకు వివరించారు. ఈ సమస్యలను ఓపికగా విన్న మంత్రివర్యులు సంబంధిత అధికారులకు అక్కడికక్కడే ఫోన్ చేసి బాధితుల సమస్యలు పరిష్కరించడం జరిగింది. దీంతో ప్రజలు మంత్రివర్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై వేరుశనగ విత్తన కాయల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.ఖరీఫ్ -2025, సంవత్సరానికి సంబంధించి వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 9:00 గంటలకు సంబేపల్లి మండలం, నారాయణరెడ్డిగారి పల్లెలోని రైతుసేవాకేంద్రం నందు విత్తన పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఇందులో 30 కేజీల బస్తా పూర్తి ధర రూ. 2850/-
ప్రభుత్వ రాయితీ రూ. 1140/-
రైతు వాటా రూ. 1710/-ఉంటుందన్నారు.

కావున రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రివర్యులు పై ప్రకటనలో తెలిపారు.

ఈ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, పత్రికా విలేకరులు పాల్గొని కార్యక్రమాన్ని విస్తృత చేయగలరని విజ్ఞప్తి.రాయచోటి నియోజకవర్గంలోని గున్నికుంట్ల మాలపల్లె గ్రామాల్లో త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నూతన బోర్ వేయించి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, "ప్రతి గ్రామానికీ తాగునీటి సౌకర్యం కల్పించడం మా ప్రభుత్వ ప్రాధాన్య లక్ష్యం. ప్రజల అవసరాలను గుర్తించి, తక్షణమే స్పందిస్తున్నాం" అని తెలిపారు.నూతన బోర్ ప్రారంభం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి పట్టణంలోని తమ క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూప్రజలు ఏ ఒక్కరు కూడా సమస్యలతో బాధపడకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత నిస్తోందన్నారు. గతంలో రాయచోటి నియోజకవర్గంలోని ప్రజల సమస్యలు పరిష్కారానికి నోచుకోక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారిని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి నియోజకవర్గంలో ప్రజాదర్బార్ కార్యక్రమాలు నిర్వహించి ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను మంత్రివర్యులు స్వీకరించి వాటిని అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది.



## వనపర్తి జిల్లా కేంద్రంలో నూతన వధూవరులను ఆశీర్వదించి ,నూతన స్కూల్ ను ప్రారంభించిన మాజీ మంత్రి.

**ఉదయం న్యూస్ వనపర్తి.**

వనపర్తి పట్టణం 29 వ వార్డు కు చెందిన శ్రీనివాస్ రెడ్డి (అర్.టి.సి)%ఉ%జ్యోతి ఆహ్వానం మేరకు వారి కుమారుడు, క్రాంతి కుమార్ రెడ్డి,కోడలు సుప్రజ ల వివాహం నిన్న జరిగింది. నేడు వారి నివాసానికి వెళ్లి మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. మరియు అదే వార్డు కు చెందిన నూతనంగా ఏర్పాటు చేసిన పోచ రవీందర్ రెడ్డి సన్ రైజర్ ప్లే స్కూల్ ను ప్రారంభించి మరియు పూజా కార్యక్రమంలో హాజరై మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు మాజీ మంత్రివెంట గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్,నందిమల్ల అశోక్ పోచ రవీందర్ రెడ్డి,శేఖర్ నాయక్,భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి, భారతి చిట్యాల రాము సబ్బి రెడ్డి యుగంధర్ రెడ్డి రామ్ చంద్ర రెడ్డి, బలప్ప , డి ఎస్ గౌడ్ , పాండు , రామ్ రెడ్డి, రవీందర్ రెడ్డి నంది మల్ల సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం,

**ఉదయం న్యూస్ వనపర్తి.**



వనపర్తి జిల్లా కేంద్రం 28వ వార్డ్ వెంగళరావు కాలనీలో కోట్ల శిరీష రవి ఆధ్వర్యంలో నిర్వహించి. ఉచిత మెగా వైద్య శిబిరం, రక్తదాన శిబిరంలో అత్యధికంగా పాల్గొని దాదాపు 300 మంది వినియోగించుకోవడం జరిగింది అదేవిధంగా వైద్యులు ప్రతి ఒక్కరికి ఆరోగ్యం ఎంతో ముఖ్యమని దానిని మనం చాలా జాగ్రత్తగా కాపాడుకోవాలని అదేవిధంగా ప్రతి ఒక్కరు రక్తం దానం చేసి మరొక ప్రాణాన్ని నిలబెట్టాలని తెలియజేయడం జరిగింది ఈ వైద్య శిబిరంలో ఏపీ వైసీ నేషనల్ కోఆర్డినేటర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి సామాజిక నాయకుడు పోచ రవీందర్ రెడ్డి , మత్స్యశాఖ జిల్లా అధ్యక్షుడు నందిమల్ల యాదయ్య, కోళ్ల వెంకటేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, %వీణ% బాబా, ఉమ్మల్ల రాములు, నక్క రాములు యాదవ్, ప్రేమ్ నాథ్ రెడ్డి,వినోద్ గౌడ్, శివ గౌడ్, చరణ్ రాజ్, నాగార్జున, రవి సాగర్,నరేష్ సాగర్, దిలీప్ గౌడ్, వంశీ ముదిరాజ్, అబ్దుల్లా, విజయ్, రాములు, జీవన్, నిరంజన్, రోహన్, పాల్గొన్నారు

## స్మశాన స్థలాన్ని పరిశీలించిన ఆర్డిఓ


**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



బ్రహ్మంగారిమఠం లోని పోలేరమ్మ గుడి సమీపంలో ఉన్న స్మశాన స్థలాన్ని ఆక్రమించుకున్నారు అనే విషయంపై మంగళవారం బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్ స్థానిక ఎమ్మార్వో రాజానరసింహం ఇతర సిబ్బందితో కలిసి పది ఎకరాల ఐదు సెంట్లు స్థలాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా గత 30 ఏళ్లుగా పొలం చేసుకుంటున్న పొలం యజమాని లెక్కల ఈశ్వర్ రెడ్డి ఆయన కుటుంబ సభ్యులు ఆర్డిఓ ను కలిసి వినతి పత్రం తోపాటు తమ దగ్గర ఉన్న ఆధారాలను ఆయనకు చూపించారు ఈ భూమి గత కొన్ని నెలలగా మేము చేసుకుంటున్నాం సార్ మాకు రిజిస్టర్లు ఉన్నాయి అని ఆయన దృష్టికి తెచ్చారు ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఈ భూమికి సంబంధించి లోక్ అదాలత్ లో కేసు ఉందని అలాగే మీకు ఎటువంటి ఆధారాలు లేవని రికార్డుల్లో ప్రభుత్వ భూమి గా ఉందని వారికి చెప్పారు ఏది ఏమైనా మీకు ఇంకొక అవకాశం ఇస్తున్నామని ఈ గడువులోగా మీ దగ్గర ఏమేమి ఆధారాలు ఉన్నాయో ఆధారాలు అన్నింటిని తీసుకొని ఆర్డీవో కార్యాలయానికి రావాలని ఆయన భూమి యజమానులకు తెలిపారు ఈ కార్యక్రమంలో సర్వేయర్లు ఇతర సిబ్బంది తోపాటు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు అదే సందర్భంలో స్థానికంగా ఉన్న ప్రజలు కూడా ఆర్డిఓ చర్చిస్తూ స్మశాన స్థలాన్ని ఆక్రమించుకున్నారని త్వరగా కొలతలు వేసి ఆ భూమిని వేరుచేసి స్మశానానికి కేటాయించాలని ఆర్డీవో విజ్ఞప్తి చేశారు

## పత్తికొండలో సదరం క్యాంపుల పునఃప్రారంభానికి కృషి చేయండి

**పత్తికొండ:ఉదయం న్యూస్:**



నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండలో సదరం క్యాంపుల పునఃప్రారంభానికి కృషి చేయాలని అడ్వకేట్ క్రాంతి నాయుడు తెలియజేశారు. ఈ సందర్భంగా మంగళవారం రోజున పత్తికొండ స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డిఓ కు పత్తికొండ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీఓ ఇంచార్జి క్రాంతి నాయుడు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తికొండ రెవెన్యూ డివిజన్‌లో గత ఆరు నెలలుగా సదరం క్యాంపులు నిర్వహించక పోవడంతో ఈ ప్రాంత దివ్యాంగులకు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలియజేశారు. ఈ క్యాంపులు గతంలో నియమితంగా నిర్వహించబడుతూ,గ్రామీణ ప్రాంతాల్లో నివసించే అనేక మంది దివ్యాంగులకు వైద్య పరీక్షలు,డిజబిలిటీ ధృవీకరణ సేవలు అందించేవి,కానీ ఇప్పుడు ఈ సేవలు ఇక్కడ నిలిచిపోవడం వల్ల, దివ్యాంగులు మరియు వారి కుటుంబ సభ్యులు కర్నూలు,నంద్యాల వంటి దూర ప్రాంతాలకు వెళ్లి ఖర్చుతో కూడిన ప్రయాణం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని,పత్తికొండ డివిజన్‌లో ఇప్పటికీ దాదాపు 20,000 మంది దివ్యాంగులు ఈ సేవల కోసం అప్లై చేసుకొని ఎదురుచూస్తున్నారని తెలియజేశారు.అనంతరం రెవెన్యూ డివిజనల్ అధికారికి లేఖ అందజేశారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి వైద్య ఆరోగ్యశాఖతో సమన్వయం జరిపి అవసరమైన వైద్య బృందాలు అందుబాటులో ఉంచాలని కోరినట్లు ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ప్రసాద్ బాబు,హర్ష తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఉక్కు మనిషి .. మోడీ ట్రంపు మనిషి!!

### షాద్ నగర్ సభలో బిజెపి పై విరుచుకుపడ్డ

### టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

ఇందిరమ్మతో ఆయనకు పోలికేంటి
ట్రంపు చెబితే తోక ముడిచిన మోడీ
కులాలు, మతాల చిచ్చు తప్ప పాలన తెలియని ప్రధాని, యుద్ధ విమానాల లెక్క చెప్పడానికి జంకుతున్న మోడీ ప్రభుత్వం.
మూడుసార్లు గెలిచి ఏం చేశాడో చెప్పగలడా?
బండి సంజయ్, కిషన్ రెడ్డి మంత్రులుగా అన్ ఫిట్..
లౌకికవాదమే సామరస్యానికి పునాది
బాపు మార్గంలోనే అంబేద్కర్ ఆశయాలతో నడుద్దాం
టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు.

పాకిస్తాన్ తో ధైర్యంగా భారత్ యుద్ధరంగంలోకి దిగింది అమెరికా మధ్యవర్తిత్వాన్ని తిప్పి కొట్టింది పాకిస్తాన్ ను తేరుకోలేని దెబ్బ కొట్టింది అది ఇందిరమ్మ ఘనత. ఆమె ఉక్కుమనిషి.. మరి మోడీ.. మన వాళ్లను కాపాడడంలో విఫలమయ్యారు.. చంపిన వాళ్లను శిక్షించడంలో తోక ముడిచారు.. చివరికి యుద్ధాన్ని కూడా అర్ధాంతరంగా ఆపి ట్రంప్ కు దాసోహం అన్నారు. ఇందిరమ్మతో మోడీకి పోలిక ఏంటి, మోడీ పదవుల కోసం పుట్టిన మనిషి, గాంధీ కుటుంబం త్యాగాల కోసం పుట్టింది. అని టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్



అన్నారు. షాద్ నగర్ పట్టణంలోని ఈడెన్ గార్డెన్ లో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్, ఆధ్వర్యంలో జరిగిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఓవైపు మతవిద్వేశాలను రెచ్చగొడుతూ, మరోవైపు బయటి దేశాలకు ఊడిగం చేస్తున్న మోడీ నుంచి ప్రజలను కాపాడేందుకు, దేశ సమగ్రతను ఆవిష్కరించేందుకు సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు. కుల మతాల మధ్య చిచ్చు పెట్టి దానినే రాజకీయంగా భావించే బిజెపికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. 400 స్థానాలు గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చేయాలని చూసిన మోడీకి భారతదేశ ప్రజలు తగిన బుద్ధి చెప్పారని ఆయన స్పష్టం చేశారు. ఎన్నో ఉన్నతమైన ఆలోచనలతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి దళిత, బడుగు వర్గాలకు అండగా నిలిస్తే ఆ రాజ్యాంగాన్ని నిండు పార్లమెంటులో అపహాస్యం చేయడం బిజెపికే చెల్లిందన్నారు. రాజ్యాంగాన్ని తొలగించి మనువాద రాజ్యాంగాన్ని తీసుకురావడానికి బిజెపి కుట్ర చేస్తుందని ఆరోపించారు. భారత సమూహాన్ని ఒక్క పిలుపుతో ముందుకు నడిపి స్వరాజ్యాన్ని తెచ్చిన మహాత్మా గాంధీని విమర్శించే స్థాయికి బిజెపి దిగజారింది అన్నారు. అందుకే ఈ కార్యక్రమం ద్వారా ప్రజలను చైతన్యం చేసే కార్యక్రమానికి కాంగ్రెస్ శ్రీకారం చుట్టిందన్నారు. దేశ సంపదలో 40 శాతం అంబానీలకు, ఆదానీలకు అంట కడుతూ దళిత వర్గాలకు మట్టిని మిగిలిస్తున్న హీనస్థితి, దీనస్థితి భారతీయ జనతా పార్టీదని ఆయన స్పష్టం చేశారు. అందుకే కులగణన ద్వారా ఎవరి శాతం ఎంతో తెలుసుకునేందుకు రాహుల్ గాంధీ పట్టుపట్టారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో దళితులు, గిరిజనులు, బీసీలకు మంత్రి పదవులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు.

## పార్టీ అధిష్టానం మేరకే బీసీలకు మార్కెట్ యార్డ్ చైర్మన్ నిర్ణయించారు..!

### నందవరంలో మండల నాయకుల అందరి కష్టంతోనే టీడీపీకి మెజార్టీ వచ్చింది

### అన్యాయం జరిగి ఉంటే ఎమ్మెల్యేతో మాట్లాడి చర్చించాలి

### పార్టీలో సీనియర్లు పదవి ఉన్నా లేకున్నా కొనసాగుతున్నారు

### మాధవరావు దేశాయ్ తన రాజీనామా వెనక్కి తీసుకుంటే బాగుంటుంది

### నందవరం టిడిపి నాయకులు

**నందవరం (ఉదయం న్యూస్)**





మండల పరిధిలో తెలుగుదేశం పార్టీ అధిష్టానం మేరకే నియోజకవర్గంలో దాదాపు 40 వేలకు పైగా ఉన్న కురువ బీసీ సామాజిక వర్గాన్ని గుర్తించి కురువ మల్లయ్యను వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా నిర్వహించారని టీడీపీ నందవరం మండల నాయకులు ఖాసీం వలి, ఈరన్న గౌడ్,నాగరాజు గౌడ్, రైస్ మిల్లు నారాయణరెడ్డి, చిన్న రాముడు,ధర్మపురం గోపాల్ లు పేర్కొన్నారు.స్థానిక పార్టీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ మాధవరావు దేశాయ్ నా ద్వారా మెజారిటీ వచ్చిందని చెప్పడం శోచనియంగా ఉందన్నారు. మండలంలో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు అందరూ కష్టపడితేనే మొన్న జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి మెజారిటీ వచ్చిందన్నారు. మీకేమైనా అన్యాయం జరిగి ఉంటే ఎమ్మెల్యే తో మాట్లాడి చర్చించాలని ఇలాంటి ప్రకటనలు మానుకోవాలన్నారు. తెలుగుదేశం పార్టీలోని సీనియర్లు ఉన్నారని వారు పదవి ఉన్నా లేకున్నా పార్టీ కోసం కష్టపడుతున్నారని, రానున్న రోజుల్లో అందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ దుష్ప్రచారం చేయడం మంచి పద్ధతి కాదన్నారు. అసంతృప్తిలో పడి రాజీనామా చేసిన మాధవరావు దేశాయ్ మీ రాజీనామాను నిర్ణయించుకొని వెనక్కి తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తు ఉంటుందని దుర్వినియోగం చేసుకోవద్దన్నారు.నందవరం మండలంలో ఏ నాయకుడు బాధలు లేదని అందరు సంతోషంగా ఉన్నారన్నారు. మండల నాయకులందరూ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తున్నామని స్పష్టం చేశారు. మాధవరావు దేశాయి కూడా పార్టీలో చాలా కాలం నుండి ఉన్నారని అటువంటిది పార్టీపై తప్పుడు ప్రచారాలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు.నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ప్రతి సామాజిక వర్గానికి న్యాయం చేసుకుంటూ,పార్టీ పదవుల్లో సముచిత స్థానం కల్పిస్తూ వస్తున్నారని పేర్కొన్నారు.అటువంటివారిని అండగా నిలవాల్సిన మేమందరం ఇలాంటి రాజీనామా ప్రకటనల ద్వారా తప్పుడు ప్రచారం చేయడం మంచిది కాదన్నారు.ఏమన్నా మీ సమస్య ఉంటే మండల సీనియర్ నాయకుల ద్వారా ఎమ్మెల్యే తో చర్చించి సమస్యకు పరిష్కారం చూసుకోవాలన్నారు.మేమంతా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి వెంటే ఉన్నాం.ఏమన్నా సమస్య ఉంటే ఆయనతో చర్చించి పరిష్కరించుకుంటామని పేర్కొన్నారు.

ఉదయం



# పోలవరం ప్రాజెక్టు పరిశీలనలో భాగం గా మంత్రి నిమ్మల రామనయుడు తో పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.2027

ఏలూరు జిల్లా/ పోలవరం జూన్ 10 ( ఉదయం )




ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం బు్రెంకలపాడు పోలవరం ప్రాజెక్టు పరిశీలనాలో భాగంగా మంత్రి నిమ్మల రామానాయుడు తో పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు 2027
డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు పనులు పూర్తి - మంత్రి నిమ్మల రామానాయుడు.
ప్రాజెక్టు నిర్మాణ పనుల వేగవంతం చూసి వైసిపి ఓర్వలేక అసత్య ప్రచారాలు చేస్తుంది - ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.ఏలూరు జిల్లా పోలవరం ప్రాజెక్టు పనులను మంగళవారం అధికారులతో కలిసి మంత్రి నిమ్మల రామానాయుడు, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పరిశీలించారు.కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబు 3సార్లు సందర్శించారాని,పక్కా ప్రణాళికతో ప్రాజెక్టు దయా ఫ్రంమ్ వాల్ 2025డిసింబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు 2027 డిసెంబర్ నాటికి పూర్తయ్యే లక్ష్యం గా షెడ్యూల్ కి అనుగుణం గా పనులు జరిగే విధం గా అడుగులు వేస్తున్నారని,ఇప్పటికే దయా ఫ్రంమ్ వాల్ నిర్మాణం 360 మీటర్లకు కొద్దీ కాలం లోనే వేగంగా జరుగుతుందన్నారు.గాప్ 1కి సంబంధించి ఈసిఆర్ఎఫ్ డ్యామ్ 2026 కి పూర్తి చేసే లక్ష్యం గా పనులు మొదలు పెట్టడం జరిగిందని,గ్యాప్ 2కి సంబంధించి వైబ్రో కాంప్రెషన్ పనులు పనులు పూర్తి చేసి ఈ ఎడాది గ్యాప్ 2లో కూడా ఈసిఆర్ఎఫ్ పనులు మొదలు పెట్టి 2027డిసెంబర్ కల్లా పూర్తి చేసే లక్ష్యం దిశగా ఉందన్నారు.అయితే ఈ పనులు వర్షా కాలం లో కూడా ఎటువంటి ఆటంకం లేకుండా కొనసాగించే విధంగా ఎగువ కాపర్ డ్యామ్ కి కూడా సపోర్ట్ గా బట్రస్ డ్యామ్ పనులు 80శాతం పూర్తి చేసుకున్నాం అన్నారు.షెడ్యూల్ ప్రకారమే ప్రాజెక్టు నిర్మాణ పనులు జరుగుతున్నాయాన్నారు.అనంతరం ప్రాజెక్టు నిర్మాణ అధికారులతో సమీక్ష నిర్వహించి మంత్రి పలు సూచనలు చేశారు.ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూపోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు జరుగుతుంటే ప్రతి పక్ష వైసీపీ చూసి వార్వ లేక అసత్య కథనాలు ప్రచురుస్తూ పైసాచ్చిక ఆనందం పొందుతుందని మండిపడ్డారు. గత 5 ఏళ్ళ పాలనలో ప్రాజెక్టు నిర్మాణంలో భాగం గా ఒక రాయి ని కూడా జరుపకుండా పనులు చేయడం లో నిర్లక్ష్యం వహించిందని, ఇప్పటికే పోలవరం హెడ్ వర్క్స్ 80శాతం
పైగా పూర్తయ్యాయని, వైసీపీ ప్రభుత్వం చేయలేనిది, కూటమి ప్రభుత్వం లో చంద్రబాబు పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతం చేసి చూపిస్తున్నారని.మీడియా సమక్షంలో ప్యానల్ వెడల్పును 1.5మీటర్ల ఉంది అంటూ, కళ్ళకు కట్టి మరి బావర్ ప్రతినిధులు చూపించారన్నారు. డీ వాల్ నిర్మాణం లో 1.5మీటర్ల మందం తోనే నిర్మిస్తుంటే ప్రజలను తప్పుడద్రోవ పట్టిస్తున్నారన్నారు.

# రాష్ట్ర మంత్రి వాకిటి "శ్రీహరి ముదిరాజ్ కి" శుభాకాంక్షలు తెలియజేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

ఉదయం న్యూస్ వనపర్తి.



రాష్ట్ర క్యాబినెట్ విస్తరణలో భాగంగా నూతనంగా మంత్రి పదవి పొందిన వాకిటి శ్రీహరి ముదిరాజ్ ని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సోమవారం హైదరాబాదులోని తన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం, మరియు శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారుకాంగ్రెస్ పార్టీలో...లిబిపార్టీ కోసం పనిచేసే వారికి తప్పకగుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు... రాష్ట్ర ముఖ్యమంత్రిఎనుముల రేవంత్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి నిబద్ధతతో పనిచేసిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్ కి మంత్రి పదవి ఇస్తామని ప్రకటించి నేడు ఇచ్చిన మాట ప్రకారం మంత్రి పదవి ఇచ్చి తన నిబద్ధతను నిరూపించుకున్నారని ఆయన అన్నారు

# కె.టి.ఆర్ సమక్షంలో రావుల పుట్టినరోజు వేడుకలు.

ఉదయం న్యూస్ వనపర్తి



బి.ఆర్.ఎస్ పార్టీ కేంద్రకార్యాలయం,తెలంగాణ భవన్ హైదరాబాద్ నందు మాజీ ఎంపీ,మాజీ ఎం.ఎల్. ఎ, రాష్ట్ర బి.ఆర్.ఎస్ ప్రధాన కార్యదర్శి రావుల.చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి.ఆర్ సమక్షంలో ఘనంగా నిర్వహింపబడ్డాయి. కె.టి.ఆర్ కేక్ తినిపించి శాలువాతో ఘనంగా సన్మానించారు. కె.టి.ఆర్ మాట్లాడుతూ రావుల నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని వారి రాజకీయ అనుభవం పార్టీకి ఉపయోగపడాలని కోరారు. కేంద్ర కార్యాలయములో పార్టీ కార్యక్రమాలు సమన్వయం చేస్తూ తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. ఏం.ఎల్.ఏలు,ఏం.ఎల్. సిలు,పార్టీ నాయకులు రావులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



# భి మటం ఉప మండల అధ్యక్షురాలు వైసీపీకి రామ్ రామ్....

## ఎమ్మెల్యే పుట్టా సమక్షంలో భార్యాభర్తలు టిడిపిలో చేరిక

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి

బ్రహ్మంగారిమఠం మండలం రేకులకుంట గ్రామపంచాయతీ కి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మండల ఉపాధ్యక్షురాలు కూనపులి సుభాషిని ఆమె భర్త రాజా నాయుడు తో పాటు మరికొందరు మంగళవారం మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరినట్లు తెలుస్తోంది హైదరాబాదులో ఉన్న శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ కలిసి తెలుగుదేశం పార్టీలో చేరినట్లు తెలుస్తోంది మొదట శాసనసభ్యులు కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు అనంతరం రాజా నాయుడు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి వచ్చామని చెప్పినట్లు తెలుస్తోంది అంతకుముందు పుట్టా సుధాకర్ యాదవ్ తనయుడు ఏలూరు పార్లమెంట్ సభ్యులు యువనేత పుట్టా మహేష్ యాదవ్ కూడా మర్యాదపూర్వకంగా కలిసి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు ఈ కార్యక్రమంలో మైదుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత రామచంద్ర నాయుడు తో పాటు శ్రీనివాసులు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నట్లు తెలుస్తోంది

# అనంతరం కొత్తపల్లె గ్రామంలో బంధుమిత్రులు మరియు భూమా కుటుంబ అభిమానుల ఫ్యామిలీ లను కలవడం జరిగింది

ఉదయం న్యూస్ నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ...



దొర్నిపాడు మండలం W.గోవిందిన్నె గ్రామంలో శ్రీ మూల పెద్దమ్మతల్లి దేవర సందర్భంగా ఏర్పాటుచేసిన ఎద్దులు బండ లాగు పోటీలను ప్రారంభించిన టిడిపి యువ భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి గారు.స్వర్గీయ భూమా నాగిరెడ్డి శోభ నాగిరెడ్డి ల జ్ఞాపకార్థం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భార్గవ్ రామ్ గారి దంపతులు. టీడీపీ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి గారి చేతుల మీదుగా. కమిటీ సభ్యులకు మొదటి బహుమతి 1.50.000 వేల రూపాయలను అందించడం జరిగింది..

# అఖిలప్రియ భార్గవ్ రామ్ గారి దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు

ఉదయం న్యూస్ చాగలమర్రి




చాగలమర్రి మండలం నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన B సురేష్ ఈరోజు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భార్గవ్ రామ్ గారి దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ..అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భార్గవ్ గారి దంపతులు నూతనంగా నియమితుడైన సబ్ ఇన్స్పెక్టర్ B. సురేష్ కి అభినందనలు తెలియజేసి ప్రజలందరితో కలిసిపోయి ఫ్రెండ్లీ పోలీస్ గా ఉండాలని అసాంఘిక కార్యకలాపాలకు పాటుపడే వారిపై కఠిన చర్యలు తిసుకోవాలని తెలిపారు..




# కలెక్టర్ చేతులు మీదుగా షైనింగ్ స్టార్ అవార్డులు తీసుకున్న విద్యార్థులు

కురిచేడు :- ఉదయం న్యూస్

కురిచేడు మండలం బోధనంపాడు కు చెందిన వెలుతుర్ల కార్తీక్ రెడ్డి,బత్తుల రామ్ చరణ్, కు నిన్న లో జరిగిన షైనింగ్ అవార్డు పంపిణీ ల కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా చేతులు మీదుగా విద్యార్థులను సత్కరించి సర్టిఫికెట్, మెడల్, 20 వేలు నగదు పురస్కారం జిల్లా కలెక్టర్ అందజేశారు..

# ప్రభుత్వ సబ్సిడీ వేరుశనగ విత్తనాలను పంపిణీ చేసిన టిడిపి నాయకులు



తుగ్గలి:ఉదయం న్యూస్:

తుగ్గలి మండల పరిధిలోని గల ఉప్పర్లపల్లి గ్రామం నందు గ్రామ టిడిపి నాయకులు అప్పా వేణు, నీలా మనోహర్ మరియు అధికారులు రైతులకు మంగళవారం రోజున రైతు సేవా కేంద్రం నందు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కొరకే తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందని వారు తెలియజేశారు.ఎన్నికలలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం తప్పకుండా నెరవేరుస్తుందని వారు తెలియజేశారు.కూటమి ప్రభుత్వం ద్వారా రాష్ట్ర మరింత అభివృద్ధి చెందుతుందని వారు తెలియజేశారు. రైతుల సంక్షేమం కొరకు కూటమి ప్రభుత్వం పంటల మద్దతు ధరలను కూడా పెంచిందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో రాజేశ్వరి, సుంకప్ప, నాయక్,సచివాలయ సిబ్బంది,వ్యవసాయ శాఖ అధికారులు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై అత్యాచారం కేసు

అనంతపురం: శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలం ఏడు గుర్రాలపల్లిలో ఓ మైనర్ బాలికపై రెండేళ్లుగా వేర్వేరుగా 14 మంది కామాంధులు అత్యాచారం చేసిన ఘటనల తీవ్ర కలకలం రేపుతోంది.. అయితే, ఈ కేసులో అరెస్ట్ల పర్వం కొనసాగుతోంది.. గతంలోనే ఆరుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేయగా.. తాజాగా, మరో ఏడుగురు నిందితులు అరెస్ట్ చేసిన రామగిరి పోలీసులు.. పుట్టపర్తిలో జిల్లా ఎస్పీ ఎదుట నిందితులను హాజరుపరిచారు.. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వీ రత్న మాట్లాడుతూ.. మైనర్ బాలిక అత్యాచారం కేసులో పారదర్శకంగా దర్యాప్తు చేస్తున్నాం అన్నారు.. ప్రభుత్వానికి ఆపాదిస్తూ కొన్ని మీడియాలు తప్పుడు కథనాలు రాయడాన్ని ఖండిస్తున్నాం అన్నారు.. జిల్లాలో మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.. జిల్లాలో పోలీసులు నిష్పక్షపాతంగా పనిచేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా క్రైమ్ రేట్ 31 శాతం తగ్గినట్టు వెల్లడించారు.
కాగా, మైనర్ బాలికపై రెండేళ్లుగా అత్యాచారానికి ఒడిగట్టారు కామాంధులు.. రెండేళ్లుగా బాలిక శరీంపై దాడులు చేస్తూ.. అనేక రకాలుగా చిత్రహింసలకు గురిచేశారు.. ఇక, రెండేళ్లు మౌనంగా ఆ కామాంధుల శారీరక, మానసిక హింసను భరిస్తూ వచ్చిన ఆ బాలక.. తట్టు-కోలేక చివరకు పోలీసులను ఆశ్రయించడంతో ఈ దారుణం వెలుగులోకి వచ్చినట్టు-అయ్యింది.. శ్రీ సత్యసాయి జిల్లాలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే.

# ప్రభుత్వ పథకాల అమలుకు ఈ-కేవైసీ తప్పనిసరి...ఎంపీడీవో విశ్వ మోహన్

తుగ్గలి:ఉదయం న్యూస్:



లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు వర్తించాలంటే ఈ-కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని తుగ్గలి ఎంపీడీవో విశ్వమోహన్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రేషన్ కార్డు గల ప్రతి ఒక్కరూ తమ పరిధిలోని గల సచివాలయాల యందు ఈ-కేవైసీను పూర్తి చేసుకోవాలని ఆయన తెలియజేశారు.మండల వ్యాప్తంగా రేషన్ కార్డులకు సంబంధించి ఈ- కేవైసీలు,హౌస్ హెూల్డ్ మ్యాపింగ్ లు చాలా పెండింగ్ ఉన్నాయని ఆయన తెలియజేశారు.ఈ-కేవైసీ మరియు హౌస్ హెూల్డ్ మ్యాపింగ్ పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు మాత్రమే ప్రభుత్వం అందజేసే పథకాలు వర్తిస్తాయని, లేనియెడల ప్రభుత్వ పథకాలు ఏవి మంజూరు కావని ఆయన తెలియజేశారు.రేషన్ కార్డు నందు ఐదు సంవత్సరాలు పైబడిన పిల్లలందరూ బయోమెట్రిక్ ను అప్డేట్ చేసుకోవాలని ఆయన తెలియజేశారు.తల్లికి వందనం పథకం వర్తింపునకు హౌస్ ఓల్డ్ మ్యాపింగ్,ఈ-కేవైసీ మరియు తల్లి బ్యాంకు ఖాతాకు ఎన్పీసీఐ తప్పనిసరిగా ఉండాలని ఆయన తెలియజేశారు.ఈ కేవైసీ కు మరియు హౌస్ హెూల్డ్ మ్యాపింగ్ కు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే తమ పరిధిలోని గల సచివాలయ సిబ్బందిని కలిసి వారి ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని ఎంపీడీవో విశ్వమోహన్ తెలియజేశారు.

# ఘనంగా శాలువా, పూలతో సన్మానం

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ



ఈ రోజు ప్రభుత్వ ఉప ఖజానా కార్యాలయం, ఆళ్ళగడ్డ లో ఇద్దరు సీనియర్ అకౌంటెంట్ వెంకట్రావు మరియు ప్రవీణ్ కుమార్ గారు, మరియు షరాప్ ఇక్కడ నుండి ఉమ్మడి జిల్లా కర్నూలు కు బదిలీ అయ్యారు.వారినీ మన గిరిజన నాయకులు మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్, సమాజ సేవకులు, డా గంగన్న గారు వారిని ఘనంగా శాలువా, పూలతో సన్మానం చేశారు. గంగన్న మాట్లాడుతూ, వెంకట్రావు గత 15 సంవత్సరాల పాటు ఆళ్ళగడ్డ ఇక్కడ పని చేసి సమాజానికి మరియు కార్యాలయ సిబ్బంది కి ఇటువంటి భేదాలు లేకుండా, తన పని తాను చేసుకుంటూ మరియు వచ్చిన వారికి ముఖ్యంగా పెన్షన్ తీసుకొనే వారికి ఎప్పుడూ ఇబ్బందులు లేకుండా సహా సహా కారాలు అందించేవారు అని చెప్పారు.మరియు ప్రవీణ్ కుమార్ గత 6 సంవత్సరాల పని చేశారు మరియు %వీఃఎ%. యునుస్ బాష (షరాప్) కూడా ఈరోజు నందికొట్కూరు కు బదిలీ అయ్యారు.ఈ కార్యక్రమంలో %బాూ% సుశీల గారు మాట్లాడుతూ మాకు మంచి వారు బదిలీ అయినప్పటికీ ఉద్యోగ వృత్తి లో తప్పని పరిస్థితి కార్యాలయ సీనియర్ అకౌంటెంట్ రాముడు సిబ్బంది పాల్గొన్నారు.

# పూలమాలతో ఏలూరి రామకృష్ణ ను గన్ని వీరాంజనేయులు ను సత్కరించిన చింతలపూడి ఎమ్మెల్యే రేషన్ కుమార్

ఏలూరు జిల్లా / కామవరపు కోట జూన్ 10 ( ఉదయం )



ఏలూరు జిల్లా కామవరపు కోట మండలం చింతలపూడి శాసన సభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ , కామవరపుకోట మండల టీడీపీ అధ్యక్షులు హరిబాబు ఇటీవల ఏ పి సి ఓ బి ఛైర్మన్ గా నియమితులైన గౌరవనీయులు గన్నీ వీరాంజనేయులు , వారి యొక్క నివాసం భీమడోలు లో ప్రత్యేకంగా కలసి అభినందనలు తెలియజేశారు.పూల కుచంతో ఘనంగా సన్మానం చేసి సొంగా రోషన్ కుమార్ , ఏలూరి హరిరామకృష్ణ (హరిబాబు) , గన్నీ వీరాంజనేయులు ఏ పి సి ఓ బి ఛైర్మన్ పదవిలో విశేష విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా చింతలపూడి ఎమ్మెల్యే శ్రీ సోంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ,"గౌరవనీయులు గన్నీ వీరాంజనేయులు వంటి అనుభవజ్ఞుడు ఏ పి సి ఓ బి ఛైర్మన్ గా నియమితులవడం రాష్ట్రానికి ఎంతో గర్వకారణమని అన్నారు. ఆయన నాయకత్వంలో సహకార రంగం కొత్త ఆవిష్కరణల దిశగా ముందుకెళ్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అలాగే, కామవరపుకోట మండల టీడీపీ అధ్యక్షులు ఏలూరి హరిరామకృష్ణ (హరిబాబు) నియమితులైన దగ్గరి నుండే, మండలానికి ఉత్తమ నాయకత్వం అందిస్తూ ప్రజలలో ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తున్నారని, ఆయన సేవలను అభినందించారు.ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ:సహకార రంగాన్ని బలోపేతం చేయడానికి గన్నీ నాయకత్వ చేయాలని అన్నారు.

# ప్రెగ్నెన్సీ టైమ్‌లో ఈ ఆసనాలు వేస్తే..!

గర్భిణుల శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా ఎంతో మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. గర్భంతో ఉన్న మహిళలు ముఖ్యంగా రెండో, మూడో త్రైమాసికాల్లో కొన్ని యోగాసనాలు ప్రాక్టిస్ చేస్తే.. తల్లి, బిడ్డ ఆరోగ్యానికి మేలు జరగుతుందని నిపుణులు అంటున్నారు. యోగా ప్రెగ్నెన్సీ సమయంలో ఎక్కువగా ఇబ్బంది పెట్టే.. వెన్నునొప్పి, వాపు, నిద్రలేమి వంటి సమస్యలను దూరం చేయడానికి సహాయపడుతుంది. అయితే, గర్భిణులు యోగాసనాలు ప్రాక్టిస్ చేసే ముందు వైద్య నిపుణులను సంప్రదించడం మేలు. యోగా నిపుణుల ఆధ్వర్యంలో యోగాసనాలు ప్రాక్టిస్ చేస్తే.. సురక్షితం అని గుర్తుంచుకోండి. ప్రెగ్నెన్సీ సమయంలో ఏ యోగాసనాలు ప్రాక్టిస్ చేస్తే తల్లి, బిడ్డ ఆరోగ్యానికి మంచిదో ఈ స్టోరీలో చూసేయండి.

వృక్షాసనం.. సుఖ ప్రసవం కావడానికి కటి వలయం, పిరుదుల్లోని కండరాలు దృఢంగా, ఫ్లెక్సిబుల్‌గా మారడం ఎంతో అవసరం. వృక్షాసనం వల్ల ఈ రెండు ప్రయోజనాలు చేకూరతాయి. అలాగే మానసిక ప్రశాంతతకు, శరీరం బ్యాలన్స్ అవడానికీ వృక్షాసనం తోడ్పడుతుంది.

ఇలా వేయండి.. వృక్షాసనం వేయడానికి.. రెండు కాళ్లూ దగ్గర పెట్టుకుని నిలబడాలి. మెల్లగా కుడికాలును పైకి లేపి కుడి పాదాన్ని ఎడమ తొడ మీద ఆనించి అరికాలితో కొద్దిగా నొక్కుతున్నట్లుగా ఉంచి ఒక్క కాలిమీద నిలబడాలి. మెల్లగా శ్వాస తీసుకుంటూ రెండు చేతులనూ భుజాల మీదుగా తల పైకి తిన్నగా తీసికెళ్లి నమస్కార ముద్రలో ఉంచాలి. చూపును ముక్కు అంచు మీద కేంద్రీకరించాలి. ఈ ఆసనంలో ఉండగలిగినంత సేపు ఉండాలి. మెల్లగా చేతులను, కాలును కిందికి దింపి సేద తీరాలి. ఇలాగే రెండో కాలితో చేయాలి. రెండు











కాళ్లతో కలిపి రోజూ ఐదు నిమిషాలు చేస్తే మంచిది..

ఉష్ట్రాసనం.. ప్రెగ్నెన్సీ సమయంలో మహిళలు ఉష్ట్రాసనం ప్రాక్టిస్ చేస్తే.. వెన్నెముకకు చక్కటి సపోర్ట్ లభిస్తుంది, భుజాలు, ఛాతీ, పిరుదులు.. వంటివి ఫ్లెక్సిబుల్‌గా మారతాయి. ఇక డెలివరీ సమయంలో బేబీని బయటికి నెట్టేటప్పుడు కాళ్లు ఎంత ఫ్లెక్సిబుల్‌గా ఉంటే మనపై ఒత్తిడి అంత తగ్గుతుంది.

ఇలా వేయండి.. ఉష్ట్రాసనం వేయడానికి ముందుగా మోకాళ్ల మీద కూర్చోవాలి. రెండు పాదాలనూ కిందికి అదిమిపెట్టి ఉంచాలి. వీలైనంత వెనక్కి వంగి, కుడి చేత్తో కుడి కాలి మడమని, ఎడమ చేత్తో ఎడమకాలి మడమని పట్టుకోవాలి. తలను పూర్తిగా కిందికి వంచేయాలి. శరీరం సహకరించినంత వరకే వంగండి. ఈ భంగిమలో ఎంతసేపు ఉండగలిగితే అంతసేపు ఉండొచ్చు. తర్వాత మెల్లగా రిలాక్స్ అవ్వాలి. ఇలా రెండు, మూడుసార్లు చేయాలి.

**వీరభద్రాసనంలో మోకాలి దాకా వంగి నిలబడితే మంచిది. లేదంటే మీకు కుదిరినట్లు చేయొచ్చు. ఈ భంగిమలో శ్వాస తీసుకుని వదులుతూ కనీసం 30 క్షణాలపాటు ఉంటే మంచిది. ఇదే విధంగా కుడి కాలును వెనక్కు జరిపి చేయాలి. ఇలా కాళ్లు మారుస్తూ 30 క్షణాల చొప్పున నాలుగు సార్లు చేయాలి. వీపు, శరీరంలోని కండరాలను దృఢం చేసుకోవడానికి ఈ వ్యాయామాలు చక్కగా ఉపయోగపడతాయి.**

వీరభద్రసనం.. ఈ భంగిమను సాధన చేయడం వల్ల కటి వలయంలోని కండరాలకు చక్కటి వ్యాయామం అంది అవి మరింత దృఢంగా, ఫ్లెక్సిబుల్‌గా మారతాయి. తద్వారా ప్రసవం సమయంలో ఇబ్బందులు రావు.

ఇలా వేయండి.. రెండు కాళ్లూ కొంచెం దూరంగా పెట్టి సౌకర్యంగా ఉండేట్లు చూసుకోవాలి. ఎడమ పాదాన్ని వెనుకవైపునకు జరపాలి. కుడికాలు అలానే ఉండాలి. పిరుదులను వీలైనంత కిందికి వంచి, కుడి మోకాలిని 90 డిగ్రీలు వంచాలి. ఎడమ మోకాలు వంచకుండా తిన్నగానే ఉండాలి. రెండు చేతులూ భుజాలకు సమాంతరంగా చాచి ఉంచి ముందుకు చూస్తుండాలి.

వీరభద్రాసనంలో మోకాలి దాకా వంగి నిలబడితే మంచిది. లేదంటే మీకు కుదిరినట్లు చేయొచ్చు. ఈ భంగిమలో శ్వాస తీసుకుని వదులుతూ కనీసం 30 క్షణాలపాటు ఉంటే మంచిది. ఇదే విధంగా కుడి కాలును వెనక్కు జరిపి చేయాలి. ఇలా కాళ్లు మారుస్తూ 30 క్షణాల చొప్పున నాలుగు సార్లు చేయాలి. వీపు, శరీరంలోని కండరాలను దృఢం చేసుకోవడానికి ఈ వ్యాయామాలు చక్కగా ఉపయోగపడతాయి. రక్తంలో చక్కెర స్థాయుల్ని తగ్గించి, రక్తప్రసరణను క్రమబద్ధీకరించి, జీవక్రియల్ని వేగవంతం చేస్తాయివి! ఈ క్రమంలో సాధారణంగా ఊపిరి తీసుకుంటూ ఒక్కో భంగిమలో సుమారు 10 సెకన్ల పాటు ఉండాలి.

# పిల్లలకి జ్ఞాపకశక్తి పెరగాలంటే...









చదివే పిల్లలకి జ్ఞాపకశక్తి ఉండడం వల్ల వారు చదువులో ముందుడడమే కాదు. జీవితంలోనూ ముందుంటారు. మరి అలా జ్ఞాపకశక్తి పెరగాలంటే వారికి మంచి పోషకాహారం ఇవాలి అందులో భాగంగానే నేడు పిల్లల జ్ఞాపకశక్తిని పెంచే ఫుడ్స్ గురిచి తెలుసుకుందాం.

బ్లూ బెర్రీస్.. బెర్రీస్‌లో బ్లూ బెర్రీస్ బ్రెయిన్ హెల్త్‌కి చాలా మంచిది. పరిశోధన ప్రకారం, బ్లూ బెర్రీస్ ఆంథోసైనిన్స్ ఉత్తమ సహజ వనరులు. ఈ సమ్మేళనం బ్రెయిన్లోని న్యూరాన్లు తమ కార్యకలాపాలను ప్రారంభించడానికి హెల్ప్ చేస్తుంది.

బ్రకోలీ.. పిల్లలకి బ్రకోలీ ఇవ్వడం కూడా చాలా మంచిది. దీనిలో విటమిన్ కె పుష్కలంగా ఉండి జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. బ్రకోలీ బ్రెయిన్ హెల్త్‌కి చాలా మంచిది. దీని వల్ల శరీరం కేంద్ర నాడీ వ్యవస్థ సరిగ్గా పనిచేయడానికి సాయపడుతుంది.

డ్రైఫ్రూట్స్.. నట్స్, డ్రైఫ్రూట్స్ ఆరోగ్యానికి చాలా మంచివని చెబుతారు. రోజూ కొన్ని డ్రై ఫ్రూట్స్ తినడం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది. మాంసకృత్తులు, ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్స్, ఖనిజాలు పుష్కలంగా వాల్‌నట్స్, పిస్తాలు, బాదం, జీడిపప్పులు పిల్లలకి తినిపించండి. దీని వల్ల పిల్లల నాడీ వ్యవస్థని ఆరోగ్యంగా ఉండడానికి డ్రై ఫ్రూట్స్ హెల్ప్ చేస్తాయి. చేపలు.. పిల్లలకి ఇచ్చే బెస్ట్ ఫుడ్స్‌లో చేపలు కూడా ఉంటాయి. ఇందులో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్‌ని కలిగి ఉన్న చేప పిల్లల అభివృద్ధికి చాలా మంచిది. ఈ కొవ్వు ఆమ్లాలు బ్రెయిన్ డెవలప్‌మెంట్, పనితీరుకి చాలా మంచిది. ఒమేగా 3 అధికంగా ఉండే ఆహారాలు పిల్లలకి జ్ఞాపకశక్తిని పెంచుతాయి. కాబట్టి, పిల్లలకి రెగ్యులర్‌గా చేపలని తినిపించొచ్చు.

ఆకుకూరలు.. పిల్లలకు ఆకుకూరలు పెట్టడం చాలా మంచిది. ఆకుకూరలు జీవక్రియని పెంచుతాయి. ఇది త్వరగా జీర్ణమవుతుంది. శరీరానికి పోషకాలను అందిస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. పాలకూరలో ఫోలేట్ పుష్కలంగా ఉంటుంది. ఇది నాడీ వ్యవస్థ పనితీరుని మెరుగుపరుస్తుంది. ఇది జ్ఞాపకశక్తిని పెంచే విటమిన్లు, ఖనిజాలకి మూలం.

గుడ్డు.. పిల్లలకి ప్రతిరోజూ గుడ్లు ఇవ్వడం చాలా మంచిది. గుడ్డులో ప్రోటీన్ ఉంటుంది. ఇది పిల్లలకి పెట్టడం వల్ల వారికి శక్తి పెరుగుతుంది. కోడిగుడ్డు పచ్చ సొనలో కోలిన్ పుష్కలంగా ఉంటుంది. దీని వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది. ఇది మాత్రమే కాదు గుడ్లలో ఫోలేట్, ఫాస్పరస్, కాల్షియం, జింక్, సెలీనియంతో పాటు విటమిన్స్ ఎ, బి2, బి5, బి6, డి, ఇ, కెలు కూడా పుష్కలంగా ఉన్నాయి. ఇవన్నీ జ్ఞాపకశక్తి, బ్రెయిన్ డెవలప్‌మెంట్‌ని ప్రోత్సహిస్తాయి.

# విటమిన్ డి అందాలంటే ఇవి తినండి..












బాడీలో విటమిన్ డి లోపం కారణంగా చాలా సమస్యలు వస్తాయి. విటమిన్ డి లోపం ప్రపంచ జనాభాలో 13 శాతం వరకూ ఎఫెక్ట్ చేస్తుంది. అందుకే అసలు విటమిన్ డి ఎందుకు అవసరం. రోజు ఎంత తినాలో ఎలా సమస్యని అధిగమించాలో ఇప్పుడు చూద్దాం.

విటమిన్ డి లోపం ఎందుకొస్తుంది..

విటమిన్ డి అంటే.. విటమిన్ డి కొవ్వులో కరిగే విటమిన్ ఇది కాల్షియం శోషణకి చాలా ముఖ్యమైనది. విటమిన్ డి ఆరోగ్య కణాల పెరుగుదలకు, ఆరోగ్య సమస్యలు రాకుండా చేస్తుంది. దీని వల్ల ఎముకల బలంగా మారతాయి. పిల్లల్లో రికెట్స్ వ్యాధిని రాకుండా చేస్తుంది. వయసు ఎక్కువగా ఉన్నవారిలో బోలు ఎముకల సమస్య నుంచి కాపాడుతుందని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ చెబుతోంది.

రోజుకి ఎంత విటమిన్ డి.. నేషనల్ అకాడమీ ఆఫ్ మెడిసిన్ 600-800 సరిపోతుందని చెబుతోంది. రోజుకి 4000 విటమిన్ డి తీసుకోవడం చాలా మందికి అవసరమని చెబుతున్నారు. అయితే, కొంతమందికి రక్తస్థాయిలను పెంచడానికి తాత్కాలికంగా ఎక్కువ మోతాదులో అవసరం కావొచ్చు. నాన్ టాక్సిక్ అయినప్పటికీ, 4000 యొక్క దీర్ఘకాలిక మోతాదులు ఉత్తమంగా నివారించబడతాయి.

ఎండకి ఎందుకు ఉండాలంటే.. సూర్యరశ్మిని విటమిన్ డి అంటారు. సూర్యుని నుండి లభించే ఉత్తమ పోషకాల్లో ఒకటి. ఎండలో మనం ఉన్నప్పుడు విటమిన్ డి లభిస్తుంది. సూర్యుని నుండి లభించే ఎండ మనం ఆహారం ద్వారా తీసుకున్నదానికంటే రెండు రెట్లు ఎక్కువ. అయినా, ముదురు రంగు ఉన్నవారు మెలనిన్ ఉత్పత్తి పెరగడం వల్ల విటమిన్ డి ఉత్పత్తి తగ్గుతుంది. వృద్ధాప్యం తర్వాత చర్మంలో విటమిన్ డి సహజంగా తగ్గుతుంది. ఎండ ఉన్న ప్రదేశాల్లో ఉన్నవారికి విటమిన్ డి లోపం ఉండదు. రోజుకి ఎంతసేపు ఎండలో.. రోజువారీ విటమిన్ డి కోసం కేవలం 8 నుంచి 15 నిమిషాల వరకూ ఎండలో ఉంటే చాల్నా. ముదురు రంగు ఉన్నవారికి ఎక్కువ సమయం పడుతుంది. అయితే, 15 నిమిషాల కంటే ఎక్కువసమయం ఉండొద్దు. వీటితో పాటు కొన్ని ఫుడ్స్ తినాలి. అవేంటో చూద్దాం.

ఫ్యాటీ ఫిష్.. సీ ఫుడ్స్‌లో విటమిన్ డి ఎక్కువగా ఉంటుంది. చేపల రకాన్ని బట్టి విటమిన్ డి కంటెంట్ మారుతుంది. అందులో ట్యూనా చేప, మాకేరెల్, గుల్లలు, రొమ్యులు, సార్డినెస్, అంకోవిస్, వీటన్నింటిలో ఒమేగా 3 ఫ్యాట్స్ పుష్కలంగా ఉంటాయి.

పుట్టగొడుగులు.. పుట్టగొడుగుల్లో విటమిన్ డి పుష్కలంగా ఉంటుంది. మరీ ముఖ్యంగా అడవీ ప్రాంతంలో పెరిగిన పుట్టగొడుగుల్లో విటమిన్ డి అధిక స్థాయిలో ఉంటుంది. విషపూరిత కారకాలను నివారించడానికి నేచురల్ పుట్టగొడుగులని తినడం మంచిది. గుడ్లు.. సహజంగానే విటమిన్ డి లభించే ఫుడ్స్‌లో గుడ్డు సొన కూడా ఒకటి కోడి జాతిని బట్టి గుడ్లలో విటమిన్ డి పరిమాణం మారు తుంది. కాబట్టి, కచ్చితంగా రోజుకి ఓ గుడ్డు తినడం మంచిది. వీటితో పాటు.. ఆవుపాలు, సోయా పాలు, బాదం పాలు, పత్తి పాలు వంటి ప్లాంట్ బేస్డ్ మిల్క్ ప్రోడక్ట్స్, నారిం జరసం, ధాన్యాలు, పెరుగు, విటమిన డి టోఫు వంటి ఫుడ్స్‌లోనూ ఉంటుంది.

# బాదం నూనెతో..









బాదం నూనెతో.. ప్రకాశవంతమైన చర్మం, ఒత్తైన జుట్టు మీ సొంతం..!

అమెజాన్ మెగా ఎలక్ట్రానిక్ డేస్ ఎ లాప్‌టాప్స్, స్మార్ట్ వాచీలు, హెడ్ ఫోన్స్ ఇంకా మరెన్నో వాటిపై 65% వరకు తగ్గింపు మచ్చలేని, మృదువైన, ప్రకాశవంతమైన చర్మం.. ఒత్తైన, పట్టులాంటి పొడవైన జుట్టు కావాలని కోరుకోని అమ్మాయి ఉండదు. అయితే, కాలుష్యం, ధూళి, దుమ్ము, సూర్యకిరణాలు, ఒత్తిడి, చెడు ఆహార అలవాట్ల కారణంగా చర్మ, కేశ సమస్యలు ఎక్కువవుతున్నాయి. ఆ కారణాల వల్ల చర్మం, జుట్టు నిస్తేజంగా, నిర్జీవంగా మారుతుంది. ఈ సమస్యలకు చెక్ పెట్టి, అందాన్ని రెట్టింపు చేసుకోవడానికి బాదం నూనె సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఉండే విటమిన్ 'ఇ', ఎ, మోనోశ్యాచురేటెడ్ ఫ్యాటీ ఆమ్లాలు, ప్రొటీన్స్, పొటాషియం, జింక్.. వంటి పోషకాలు మీ సౌందర్యాన్ని రక్షిస్తాయి.

చర్మ సమస్యలు దూరం.. చర్మంపై అప్లై చేసుకోవడానికి స్వీట్ బాదం నూనె మాత్రమే వాడాలని నిపుణులు చెబుతున్నారు. స్వీట్ బాదం నూనెలో హైపోఅలెర్జెనిక్ గుణాలు ఉంటాయి. బాదం నూనెలో ఉండే విటమిన్ ఇ శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది స్కిన్ ఇన్ఫ్లమేషన్, వాపు, చికాకు, దురద వంటి చర్మ సమస్యల నుంచి ఉపశమనం ఇస్తుంది.

మెరిసే చర్మం మీ సొంతం.. చర్మానికి రోజూ బాదం నూనె అప్లై చేసుకుంటే.. ప్రకాశవంతమైన, మృదువైన చర్మాన్ని పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. దీనిలో మెండుగా ఉండే విటమిన్ ఇ చర్మాన్ని మృదువుగా, కాంతివంతంగా ఉంచుతుంది. దీన్ని తరచూ చర్మానికి అప్లై చేసుకుంటే.. చర్మం ఛాయ కూడా మెరుగుపడుతుందని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి.

ముడతలు మాయం.. చిన్న వయసులోనే వృద్ధాప్య ఛాయలు ఇబ్బంది పెట్టే వారికి బాదం నూనె మేలు చేస్తుంది. ఇందులోని పోషకాలు యాంటీ ఏజింగ్ కారకాలుగా పనిచేస్తాయి. దీన్ని తరచూ రాసుకోవడం వల్ల ముడతలు కూడా మాయమవుతాయి.

డార్క్ సర్కిల్స్ దూరం.. ఈ రోజుల్లో చాలా మందిని ఇబ్బంది పెట్టే సమస్య డార్క్ సర్కిల్స్. రాత్రి పడుకునే ముందు కొన్ని చుక్కల బాదం నూనెను కళ్ల కింద అప్లై చేసుకొని మృదువుగా మర్దన చేసుకోవాలి. ఇలా రోజూ చేస్తుంటే డార్క్ సర్కిల్స్ తగ్గుతాయి.

చర్మం తాజాగా మారాలంటే.. కాలుష్యం, దుమ్ము, ధూళి వంటివి చర్మాన్ని నిర్జీవంగా మారుస్తాయి. మీ చర్మాన్ని ఫ్రెష్‌గా ఉంచుకో వాలంటే.. రెండు చెంచాల పెసరపిండిలో సరిపడా బాదం నూనె కలుపుకొని పేస్ట్‌లా చేసుకోవాలి. దీన్ని చర్మానికి నలుగులా రాసుకుంటే మృతకణాలు తొలగిపోతాయి. చర్మం తాజాగా మారుతుంది.

హెయిర్ డ్యామేజ్ అయితే.. సూర్య కిరణాలు, కాలుష్యం కారణంగా జుట్టు చివర్లు చిట్లడం, పొడిబారడం వంటి సమస్యలు కొందరిని ఇబ్బంది పెడుతుంటాయి. ఇలాంటప్పుడు బాదం నూనె, ఆముదం , ఆలివ్ నూనెల్ని సమభాగాలుగా తీసుకొని మిక్స్ చేయండి. ఈ నూనెతో కుదుళ్లను మర్దన చేసుకోవాలి. ఇలా కనీసం వారంలో రెండు సార్లు చేస్తే జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది.


జుట్టు ఒత్తుగా పెరుగుతుంది.. బాదం నూనె హెయిర్ గ్రోత్కు అద్భుతంగా పని చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇది జుట్టు పెరుగుదలను ప్రోత్సహిం చడమే కాదు.. కేశాలకు కాంతినందిస్తుంది, మృదు వుగా మారుస్తుందని అంటున్నారు . వారానికి కనీసం రెండుసార్లు ఈ నూనెతో తల మర్దన చేసుకుని తలస్నానం చేస్తే.. ఒత్తైన జుట్టు సొంతం చేసు కోవచ్చు.





# నాగ చైతన్య గుర్తులను పూర్తిగా చెరిపేసిన సమంత..





మాయోసైటిస్ కారణంగా కొన్నాళ్ళపాటు సినిమాల నుంచి బ్రేక్ తీసుకున్న సమంత.. మళ్ళీ వరుస ప్రాజెక్ట్స్ తో బిజీగా మారిపోయారు. ఓవైపు సినిమాలు చేస్తూనే, మరోవైపు వెబ్ సిరీస్ లతో సత్తా చాటుతున్నారు. సొంతంగా ప్రొడక్షన్ హౌస్ స్టార్ట్ చేసి నిర్మాతగానూ సినిమాలు చేస్తున్నారు. ఇంకో పక్క బ్రాండ్ ప్రమోషన్స్ తోనూ ఫుల్ బిజీగా జీవితాన్ని గడుపుతున్నారు. తాజాగా సీక్రెట్ ఆల్కమిస్ట్ అనే బ్రాండ్ ప్రమోషన్స్ లో భాగంగా ఆమె తన సోషల్ మీడియాలో ఓ వీడియోని షేర్ చేసారు. 'దాచడానికి ఏమీ లేదు' అనే క్యాప్షన్ పెట్టారు. దీనిపై నెటిజన్లు పలు రకాలుగా కామెంట్స్ చేస్తున్నారు.

సమంత చేతి మీద బాణం గుర్తులాంటి పచ్చబొట్టు ఒకటి ఉంటుంది. అలానే పక్కటెముకల భాగంలో 'చై' అనే టాటూ ఉండేది. ఆమె మెడపై అనే మరో పచ్చబొట్టు ఉంటుంది. నాగ చైతన్య, సమంత తొలిసారిగా కలిసి నటించిన 'ఏమాయ చేసావే' సినిమా గుర్తుగా ఈ టాటూ వేయించుకున్నారు. ఇది తనకు ఎంతో స్పెషల్ అని సామ్ పలు సంద ర్భాల్లో చెప్పారు. అయితే తాజాగా సమంత ఇన్స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన వీడియోలో ఆమె మెడ భాగంలో ఉండాల్సిన ఆ పచ్చబొట్టు మాయమైంది. సామ్ ఆ టాటూని తొలిగించు కున్నారా? అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

ఇప్పటికే 'చై' టాటూని సమంత తొలిగించుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు 'ఏమాయ చేశావె' పచ్చబొట్టు కూడా కనిపించడం లేదు. మెల్ల మెల్లగా సామ్ తన మాజీ భర్త జ్ఞాపకాలను ఒక్కటొక్కటిగా చెరిపేస్తూ వస్తున్నారని సినీ అభిమానులు భావిస్తున్నారు. అయితే టాటూని శాశ్వతంగా తొలగించకపోవచ్చని, యాడ్ షూట్ కోసం పచ్చబొట్టు కనిపించకుండా మేకప్‌తో కవర్ చేసి ఉండొచ్చని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఇద్దరూ విడిపోయి వేర్వేరు దారుల్లో ప్రయాణం చేస్తున్నప్పుడు టాటూలు తొలగిస్తే తప్పేమీ లేదని మరికొందరు అభిప్రాయపడుతున్నారు.

నాగచైతన్య ఇప్పటికే కొత్త జీవితాన్ని ప్రారంభించారు. హీరోయిన్ శోభిత ధూళిపాళను పెళ్లి చేసుకున్నారు. ఇక సమంత ప్రస్తుతం డైరెక్టర్ రాజ్ నిడిమోరుతో డేటింగ్ చేస్తోందని గత కొన్నాళ్లుగా రూమర్స్ చక్కర్లు కొడుతున్నాయి. ఇద్దరూ కలిసి కనిపిస్తుండటం, సామ్ ప్రొడ్యూస్ చేసిన 'శుభం' సినిమాకి రాజ్ అన్ని పనులు దగ్గరుండి చూసుకోవడం, ఎప్పటికప్పుడు కలిసి దిగిన ఫొటోల్ని నెట్టింట షేర్ చేస్తుండటం, కలిసి దేవాలయాలకు వెళ్తుండటం ఈ పుకార్లకు మరింత బలాన్ని చేకూర్చింది. అన్నట్టూ సమంత ప్రజెంట్ రాజ్ %ఠ% డీకే డైరెక్షన్ లో 'రక్త బ్రహ్మాండ్' అనే వెబ్ సిరీస్‌లో నటిస్తున్నారు.

# మహేశ్‌బాబు మూవీలో తమిళ స్టార్ హీరో?





తొలిసారి రాజమౌళి- మహేశ్ కాంబినేషన్‌లో వస్తుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలున్నాయి. సూపర్‌స్టార్ మహేశ్‌బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కలిసి చేస్తున్న ప్రాజెక్ట్ 'SSMB29'. ఈ చిత్రం మహేశ్‌బాబు 29వ చిత్రం కాగా రాజమౌళి దర్శకత్వంలో ఆయన తొలిసారి నటించడం విశేషం. ఇప్పటికే పలు షెడ్యూల్స్ పూర్తి చేసుకున్న ఈ సినిమాకి సంబంధించి తాజా షెడ్యూల్ త్వరలోనే ప్రారంభం కానున్నట్లు సమాచారం. ఈ మూవీలో మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్, గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించి క్యాస్టింగ్ విషయంలో అనేక రూమర్లు వస్తూనే ఉన్నాయి. ఇందులో తమిళ స్టార్ హీరో చియాన్ విక్రమ్ నటిస్తున్నట్లు ఇటీవల వార్తలొచ్చాయి. రాజమౌళి చెప్పిన లైన్‌కు ఫిదా అయిపోయిన విక్రమ్ వెంటనే గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేశాడని.. త్వరలోనే యూనిట్‌తో జతకలవనున్నాడని ప్రచారం జరిగింది. అయితే దీనిపై ఇరువైపుల నుంచి ఎలాంటి క్లారిటీ రాలేదు.

తాజాగా ఈ మూవీకి సంబంధించి మరో ఇంట్రస్టింగ్ విషయం వెలుగులోకి వచ్చింది. ఫారెస్ట్ అడ్వెంచర్ జోనర్‌లో రూపొందుతున్న ఈ సినిమాలో సీనియర్ హీరో మాధవన్ కీలక పాత్రలో నటించనున్నాడట. దీనిపై అగ్రిమెంట్ పూర్తయిందని, త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశమున్నట్లు తెలుస్తోంది. దీనిపై మేకర్స్ నుంచి అఫిషియల్ అనౌన్స్‌మెంట్ రావాల్సి ఉంది. ఈ చిత్రాన్ని తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషలతో పాటు పలు అంతర్జాతీయ భాషల్లోనూ డబ్బింగ్ చేసి రిలీజ్ చేయాలని రాజమౌళి ఆలోచిస్తున్నారట. ఇప్పటికే 'ఆర్ఆర్ఆర్'తో అంతర్జాతీయ ఖ్యాతి పొందిన రాజమౌళి తాజా చిత్రాన్ని అంతకుమించి అంతర్జాతీయంగా ప్రమోట్ చేసేందుకు ప్లాన్ వేస్తున్నారట. దీనికోసం పలు అంతర్జాతీయ స్టుడియోలతో చర్చలు జరుపుతున్నారట. భారతీయ సినీ పరిశ్రమలో ఇప్పటివరకు రానటువంటి సరికొత్త కథతో తెరకెక్కనున్న ఈ చిత్రం ఓ మైలురాయిగా నిలిచిపోనుందట.

ఈ చిత్రాన్ని మొదట రెండు భాగాలుగా విడుదల చేయాలని భావించిన రాజమౌళి, ఇప్పుడు ఒకేభాగంగా రిలీజ్ చేయాలని అనుకుంటున్నారట. అయితే నిడివి మాత్రం 3.30 గంటలు వచ్చే అవకాశముందట. ఇది భారతీయ సినిమాల్లో అరుదైన మరియు సాహసోపేతమైన ప్రయత్నంగా చెప్పొచ్చని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి.

# 35 శాతం షూటింగ్ కంప్లీట్!



పాన్ ఇండియా హిట్‌గా నిలిచిన 'కల్కి 2898 ఏ.డి'కి సీక్వెల్‌గా తెరకెక్కుతున్న 'కల్కి 2'పై కీలక అప్డేట్ వచ్చింది. ప్రాజెక్ట్‌పై అనేక ఊహాగానాలు వెలువడుతున్న నేపథ్యంలో నిర్మాతలు స్వప్న దత్, ప్రియాంక దత్ క్లారిటీ ఇచ్చారు. ఈ మూవీ ఇప్పటికే 35 శాతం వరకు షూటింగ్ పూర్తి చేసుకున్నట్టు తెలిపారు. ప్రభాస్ ప్రస్తుతం 'ద రాజా సాబ్', 'ఫౌజీ' చిత్రాల్లో బిజీగా ఉండగా, ఆ తర్వాత 'స్పిరిట్' పూర్తి చేసి 'కల్కి 2'కి పూర్తిగా సమయం కేటాయించనున్నాడు.

ప్రభాస్, నాగ్ అశ్విన్ కాంబినేషన్లో వచ్చిన 'కల్కి 2898 ఏడీ' ఎంతటి ఘన విజయం సాధించిందో తెలిసిందే. రూ.600 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ మూవీ సుమారు రూ.1200 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టింది. వెండితెరపై సరికొత్త లోకాన్ని ఆవిష్కరించిన ఈ చిత్రానికి సీక్వెల్ ఎప్పుడొస్తుందా అని ప్రభాస్ ఫ్యాన్స్ ఆశగా ఎదురుచూస్తున్నారు. అన్ని సక్రమంగా జరిగితే ఇప్పటికే సీక్వెల్ షూటింగ్ మొదలుకా వాల్సి ఉంది. అయితే ప్రభాస్ బిజీ షెడ్యూల్ కారణంగా షూటింగ్ ఆలస్యం అవుతో ంది. దీంతో డైరెక్టర్ నాగ్ అశ్విన్ ప్రస్తుతానికి ఆ ప్రాజెక్టును పక్కన పెట్టేసి మరో దానిపై ఫోకస్ పెట్టినట్లు వార్తలొచ్చినా అది నిజం కాదని తెలుస్తోంది. నాగ్ అశ్విన్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ... 'కల్కి 2' షూటింగ్ ఈ ఏడాది డిసెంబర్‌లో ప్రారంభమయ్యే అవకాశముందన్నారు. తొలి పార్ట్ కంటే సీక్వెల్‌లో ప్రభాస్ పాత్రకు మరింత ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఆయన రోల్ కర్ణుడి చుట్టూ నడుస్తుందని వెల్లడించారు.

ప్రభాస్ ప్రస్తుతం 'ది రాజా సాబ్', 'ఫౌజీ' చిత్రాలతో బిజీగా ఉన్నారు. వీటి తర్వాత త్వరలో 'స్పిరిట్' యూనిట్‌తో కలవనున్నారు. 'స్పిరిట్' కోసం బల్క్ డేట్స్ ఇచ్చిన ప్రభాస్ దాని తర్వాతే 'కల్కి 2'కి డేట్స్ ఇస్తానని చెప్పినట్లు తెలుస్తోంది. అయితే ఈలోగా అమితాబ్ బచ్చన్, దీపికా పదుకొణె, కమల్ హాసన్ వంటి స్టార్ల షెడ్యూల్‌ని సమన్వయం చేయాల్సి ఉంది. ఈ ప్రాజెక్ట్ నుంచి దీపికా పదుకొణే తప్పుకుంటున్నట్ల వార్తలు రాగా దీన్ని మేకర్స్ ఖండించారు. ఈ మూవీ ఇంకా ప్రీ ప్రొడక్షన్ దశలోనే ఉందని... దీపిక పాత్రపై ఎలాంటి మార్పులు లేవని స్పష్టం చేశారు. అయితే ఈ ప్రాజెక్టు ఎప్పుడు మొదలవుతుంది, సినిమాలో ఎవరెవరు తప్పకుంటున్నారు.. ఎవరెవరు ఉంటారు? అన్నదానిపై ప్యాన్స్ కన్ఫ్యూజ్ అవుతున్నారు.

ఈ క్రమంలోనే 'కల్కి 2' మూవీపై ఓ సాలిడ్ అప్‌డేట్ వచ్చింది. ఈ ప్రాజెక్ట్ పనులన్నీ దగ్గరుండి చూసుకుంటోన్న స్వప్న దత్, ప్రియాంక దత్ తాజాగా దీనిపై కీలక విషయాలు వెల్లడించారు. 'కల్కి 2898 ఏడీ'తో పాటే సీక్వెల్‌కి సంబంధించి 35 శాతం వరకు షూటింగ్ అయిపోయిం ది. దీపికా పదుకొణె విషయంలో వస్తున్న వార్తలు కూడా ఫేకే. ఆమె ఈ చిత్రంలో నటిస్తోంది' అని క్లారిటీ ఇచ్చారు.



# 'ఏం బ్రదర్ అంటూ బిల్డప్'..

తెలుగు సినీ పరిశ్రమకి ఎన్టీఆర్, ఏఎన్నార్ రెండు కళ్లు అంటారు. ఒకే జనరేజన్లో ఇద్దరూ ఉన్నత స్థానానికి చేరుకుని ప్రేక్షకుల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించిన మహానటులు వీరు. వృత్తి పరంగా ఎంత పోటీ ఉన్నా వీరిద్దరి మధ్య అనుబంధం, స్నేహం, సహకారం సినీ పరిశ్రమకు ఆదర్శంగా నిలిచాయి. ఇద్దరి కుటుంబాల మధ్య కూడా మంచి సాన్నిహిత్యం ఉండేది. అయితే ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వచ్చి ముఖ్యమంత్రి అయ్యాక ఇద్దరి మధ్య కొన్ని విభేదాలొచ్చాయి. ఇద్దరూ కొన్నాళ్లపాటు మాట్లాడుకో లేదు. ఎన్టీఆర్‌తో గొడవల గురించి ఓ సందర్భంలో అక్కినేని నాగేశ్వరరావు పూసగుచ్చినట్లు చెప్పుకొచ్చారు.

'ఎన్టీఆర్‌రాజకీయాల్లోకి వెళ్లిన తర్వాత రామారావు చాలా మారిపోయాడు. గతంలో నేనెప్పుడో అన్న మాటలను కొందరు ఎన్టీఆర్ సీఎం అయ్యాక ఆయనకి తప్పుగా ఎక్కించారు. దీంతో నాపై కోపం పెట్టుకున్నాడు. ఓసారి



రవీంద్ర భారతిలో మాట్లాడుతూ.. బ్రదర్ ఏం మాట్లాడినా నాకు క్యాసెట్ రూపంలో రావాలి అన్నాడు. ముఖ్యమంత్రిగా తన అధికారం చూపించడానికి అలా అన్నాడనిపించింది. అసలు ఎన్టీఆర్ కంటే నాకే పొలిటికల్ లీడర్లతో సంబంధాలు ఎక్కువగా ఉండేది. ఆయన కంటే ముందే ఎంతోమంది సీఎంలతో సాన్నిహిత్యం ఉన్నవాడిని. రాజకీయాల్లోకి రమ్మని చాలామంది కోరినా నేను వద్దనుకున్న వాడిని. అలాంటిది నాకు ఎన్టీఆర్ ఓ లెక్కా. నేను సంపాదించినదంతా ఖర్చు చేసి నేను హైదరాబాద్‌లో అన్నపూర్ణ స్టుడియో కడితే ఎన్టీఆర్ సీఎం అయ్యాక దాని జోలికి వచ్చాడు. సినిమా రంగం అభివృద్ధి కోసం నేను దాన్ని కడితే అదే ఇండస్ట్రీ నుంచి వచ్చిన ఆయన దానికి అడ్డుపడ్డాడు. దీంతో నాకు కోపం వచ్చి రామారావుతో మాట్లాడటం మానేశారు. ఓ వైపు నా స్టుడియోపై కక్షగట్టిన ఎన్టీఆర్.. నేను ఎక్కడైనా కనిపిస్తే మాత్రం 'ఏం బ్రదర్ ఎలా ఉన్నారు.. మరదలు గారు ఎలా ఉన్నారు.. నాగార్జున ఎలా ఉన్నాడు' అంటూ అడిగేవాడు. ముఖ్యమంత్రి కదా ఆ దర్జా చూపించేవాడు. ఎన్టీఆర్ రెండోసారి సీఎం అయ్యాక ఇండస్ట్రీ తరపున ఆయన ప్రమాణ స్వీకారానికి వెళ్దామని పెద్దలు నన్ను అడితిగే ఎహె పో అనేశా. మీరు ఎందుకు రాలేదని ఎన్టీఆర్ అడిగితే ఏం చెప్పాలని ఇండస్ట్రీ వాళ్లు అంటే.. నేను రానన్నానని చెప్పండి, ఎన్టీఆర్‌పై కోపంగా ఉన్నానని చెప్పండి అని సమాధానం ఇచ్చాను. ఆ తర్వాత కొద్దిరోజులకి ఎన్టీఆర్ నన్ను ఇంటికి భోజనానికి పిలిచారు. అప్పటికే ఆయన లక్ష్మీపార్వతిని రెండో పెళ్లి చేసుకున్నారు. నేను వెళ్లాక.. ఇన్నాళ్లు ఇద్దరి మధ్య ఏదో జరిగింది. స్నేహితుల్లా ఉందామని అనుకుని కలిసిపోయాం. ఆ తర్వాత ఎన్టీఆర్ పదవి దిగిపోయి చెన్నారెడ్డి సీఎం అయ్యారు. అదే సమయంలో నేను కోర్టులో కేసు గెలిచి అన్నపూర్ణ స్టుడియోని నా సొంతం చేసుకున్నాను. ఒకవేళ అప్పుడు ఎన్టీఆర్ సీఎంగా ఉంటే సుప్రీంకోర్టు వరకు వెళ్లేవాడు' అని చెప్పుకొచ్చారు అక్కినేని నాగేశ్వరరావు.

# చిరంజీవి ఎదుగుదలకి నేనే కారణం..



ఇండస్ట్రీలో లెజెండ్ అనే పదాన్ని చాలా తక్కువ మందికి మాత్రమే వాడుతుంటారు. ఆ రంగంలో వాళ్లు చేసిన కృషి, దక్కించుకున్న అభిమానమే అందుకు కొలమానంగా చూస్తారు. ఎక్కడో పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు నుంచి మద్రాస్ వెళ్లి అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేసిన వ్యక్తి ఏకంగా 151 చిత్రాలకు దర్శకత్వం వహించడమే కాకుండా గిన్నిస్ బుక్‌లోకి కూడా ఎక్కారు ఆయనే దాసరి నారాయణరావు. దీంతో పాటు 60 చిత్రాలకు పైగా కథ, స్క్రీన్‌ప్లే అందించిన ఆయన 50 చిత్రాలకు నిర్మాతగా వ్యవహరించారు. అంతేకాదు నటుడిగానూ తనదైన ముద్ర వేశారు. ఇలాంటి ఆల్‌రౌండర్లు ఇండస్ట్రీలో చాలా అరుదుగా ఉంటారు. దాసరి నారాయణరావు తన టాలెంట్‌తో తెలుగు సినీ ఇండస్ట్రీని ఏలడం ఒకెత్తు అయితే మెగాస్టార్ చిరంజీవితో ఆయనకు తలెత్తిన వివాదం ఎంతో చర్చకు దారితీసింది. ఈ విషయం గురించి ఓ ఇంటర్వ్యూలో దాసరి నారాయణరావు వెల్లడించారు.

'చిరంజీవి హీరోగా, వ్యక్తిగతంగా నాకు చాలా ఇష్టం. ఇండస్ట్రీలో ఆయన ఎదుగుదలకు నేనెంతో సాయం చేశా. నా ప్రాంతం వాడు.. పైగా నాకు బంధువు అవుతాడు. మా మేనల్లుడిని ఆయన పిన్నమ్మకి ఇచ్చి పెళ్లి చేశాం. అలాంటిది చిరంజీవిని నేనెందుకు టార్గెట్ చేస్తా. చిరంజీవి, నేను ఎప్పుడూ నేరుగా మాటా మాటా అనుకోవడం గానీ.. దూషించుకోవడం గానీ చేసుకోలేదు. ఆయన ఎదుగుదలకి నేను చేసి సాయం ఆయనకీ, ఆయన కుటుంబానికి బాగా తెలుసు. చిరంజీవి కొడుకు రామ్‌చరణ్ సినిమా ఈవెంట్‌కి వెళ్లాను, పవన్ కళ్యాణ్ సినిమాకి కూడా చీఫ్ గెస్ట్‌గా వెళ్లాను. ఆ కుటుంబంతో నాకు అనుబంధమే గానీ.. విభేదాలు లేవు.

ల'కల్కి 2'పై అదిరిపోయే అప్‌డేట్... 35 శాతం షూటింగ్ కంప్లీట్!

అయితే చిరంజీవిని నేను పొలిటికల్‌గా విమర్శించిన మాట వాస్తవం. ఎందుకంటే ఆయన ప్రజారాజ్యం అని సొంత పార్టీ పెట్టుకోగా... నేను కాంగ్రెస్ పార్టీలో ఉన్నాను. రాజకీయంగా మేమిద్దరం ప్రత్యర్థులమే. సభల్లో ఆయన కాంగ్రెస్ పార్టీని విమర్శించినప్పుడు... కాంగ్రెస్ వాదిగా నేను ఆయన్ని విమర్శించడం కామన్. అంతకుమించి మా మధ్య ఎలాంటి గొడవలు లేవు. కానీ 'మేస్త్రి' సినిమా విషయంలో మాత్రం నన్ను వాళ్లు టార్గెట్ చేశారు. అందులోని డైలాగులు చిరంజీవిని ఉద్దేశించే రాశామని నన్ను విమర్శించారు. అదొక సినిమా... అందులో ఏవో డైలాగులు ఉంటే చిరంజీవిని ఉద్దేశించే రాశానని అనుకోవడం వాళ్ల తప్పు. ఆ సమయంలో మాత్రం వాళ్లపై బాగా కోపం వచ్చింది. చిరంజీవి సినిమా హండ్రడ్ డేస్ ఫంక్షన్‌కి వెళ్లి తెలుగు సినీ ఇండస్ట్రీలో నంబర్‌వన్ హీరో లేరని.. ఒకటి నుంచి పది వరకు చిరంజీవే అని నేను చెప్పడంతో మిగతా హీరోలు చాలా హర్ట్ అయ్యారు. చిరంజీవి కోసం అంత సాహసం చేసిన నేను అతన్ని తక్కువ చేసేందుకు ప్రయత్నిస్తాను' అని క్లారిటీ ఇచ్చారు దాసరి నారాయణరావు.

# ఇది అస్సలు ఊహించలేదుగా



ప్రముఖ దర్శకుడు పూరీ జగన్నాథ్, తమిళ స్టార్ విజయ్ సేతుపతి కలిసి ఓ పాన్-ఇండియా ప్రాజెక్ట్ చేపట్టిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించి ప్రీ-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇందులో సీనియర్ బ్యూటీ టబు, కన్నడ నటుడు విజయ్ దునియా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. హీరోయిన్‌గా రాధికా ఆప్టేని తీసుకోనున్నట్లు వార్తలొచ్చినా దీనిపై ఎలాంటి అప్‌డేట్ లేదు. అలాగే మలయాళ బ్యూటీ నివేదా థామస్ పేరు కూడా బాగానే వినిపిస్తోంది. మహతి స్వర సాగర్ మ్యూజిక్ అందిస్తోన్న ఈ చిత్రాన్ని తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల చేయనున్నారు. పూరీ జగన్నాథ్, ఛార్మి కౌర్ సంయుక్తంగా పూరీ కనెక్ట్స్ బ్యానర్‌పై దీన్ని నిర్మిస్తున్నారు.

వరుస ఫ్లాపులతో టాలీవుడ్‌లో తన ప్రాభవాన్ని కోల్పోయిన పూరీ జగన్నాథ్ తాజా చిత్రంలో తన సత్తా నిరూపించుకోవాలని పట్టుదలగా ఉన్నాడు. కొద్దిరోజులుగా ఈ సినిమాకు సంబంధించి అనేక రకాల వార్తలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా టైటిల్ విషయంలో 'బెగ్గర్' పేరు బాగా వినిపిస్తోంది. ఈ పేరు విన్నవాళ్లంతా ఇదేం పేరని నిట్టూర్చినా పూరీ జగన్నాథ్ గురించి తెలిసిన వాళ్లు మాత్రం పెద్దగా ఆశ్చర్యపోలేదు. ఇడియట్, పోకిరి లాంటి టైటిల్స్ విషయంలోనే ఆయన ట్రోలింగ్‌కు గురైనా ఆ చిత్రాలు బ్లాక్‌బస్టర్‌గా నిలవడంతో 'బెగ్గర్' టైటిల్ కూడా ఆయనకు లక్ తెస్తుందని నమ్మారు. అయితే తాజాగా వినిపిస్తోన్న ప్రచారం ప్రకారం ఈ చిత్రానికి 'బెగ్గర్' అనే టైటిల్ కాకుండా 'భవతీ భిక్షాందేహి' అనే పేరు పరిశీలిస్తున్నారట. అయితే ఈ సినిమా పేరుకు తగ్గట్టుగానే బిచ్చగాడి స్టోరీలా ఉంటుందా.. లేక వేరే ఏదైనా వెరైటీగా ప్లాన్ చేశారా? అన్నది తెలియాల్సి ఉంది.

పూరీ జగన్నాథ్ తన సినిమాల్లో హీరో క్యారెక్టర్‌ని ఎంత భిన్నంగా క్రియేట్ చేస్తాడో తెలిసిందే. ఈ చిత్రాన్ని కూడా తనదైన శైలిలో ఓ సరికొత్త కథాంశంతో పూర్తిస్థాయి మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా తీర్చిదిద్దుతాడని తెలుస్తోంది. విజయ్ సేతుపతి ఇమేజ్‌కి తగినట్లుగా ఆయన రోల్‌ని పవర్‌ఫుల్‌గా డిజైన్ చేశాడట. ఈ ప్రాజెక్టును ఓకే చేసినప్పుడు విజయ్ సేతుపతిపై తమిళ ఆడియన్స్ చాలా ట్రోల్ చేశారు. పూరీ జగన్నాథ్ లాంటి డిజాస్టర్ డైరెక్టర్‌తో సినిమా ఎందుకు తీస్తున్నావని నిలదీశారు. అయితే తనకు జయాపజయాలతో సంబంధం లేదని, కథ నచ్చడంతోనే చేస్తున్నానని విజయ్ సేతుపతి క్లారిటీ ఇచ్చాడు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,